ఆంధ్రా సేఫ్ కార్పొరేషన్
విజయవాడ-1
బ్రాంచీలు
ఏలూరు రోడ్ విజయవాడ-2
ఇనుప బీరువాలు, ఉక్కు బీరువాలు, ఆఫీసు ఫర్నిచరు, మొదలగునవి అనేక సంవత్సరముల అనుభవంతో తయారు చేసి విక్రయించును.
నేడే సంప్రదించండి!

ఆంధ్రపత్రిక

Regd No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 329

శుక్రవారం 6-3-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

కె. వీరేశ్వరగారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

ప్రస్తుతప్రణాళికసమాప్తమయ్యేనాటికి సాలీనా 91 లక్షల టన్నుల దాన్యోత్పత్తి

రాష్ట్రప్రభుత్వ కార్యక్రమంపై శాసనసభలో మంత్రి బలరామిరెడ్డి వివరణ

1963-64 లో 76 లక్షల టన్నుల ఉత్పత్తి : వ్యవసాయ, మత్స్య, ఆటవికశాఖలపద్దు ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక విలేకరి) హైదరాబాదు, మార్చి 5

1964-65 లో అదనముగా 6 63 లక్షల టన్నుల ఆహార ధాన్యముల ఉత్పత్తిని సాధించదలచుకున్నట్లు, 1963-64 లో మొత్తము ఆహార ధాన్యముల ఉత్పత్తి 76 లక్షల టన్నులవరకు వుండివచ్చని వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు తృతీయ ప్రణాళిక ముగిసేనాటికి 90 97 లక్షల టన్నుల ఆహార ధాన్యముల వుత్పత్తిని సాధించే కార్యక్రమం చేసుకున్నట్లుకూడా మంత్రి చెప్పారు.

మంత్రి తమ అధీనములోని వివిధశాఖలకు సంబంధించిన పద్దులను ప్రతిపాదించారు. వ్యవసాయానికి రు 5,37,11,900 లు, కుత్సుశాఖకు రు 53,44,500లు, పశుగణాభివృద్ధికి రు 2,35,07,100 లు, అడవులశాఖ కురు 1 76,66 300లు, వ్యవసాయాభివృద్ధి, పరిశోధనకు సంబంధించిన పథకాలపై పెట్టుబడికింద రు 27,66,000 లు, అడవుల మీద పెట్టుబడికి రు 14,02,000 లు మంజూరు కోరారు.

సభాపతి శ్రీ బి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానములో వున్నారు

వివిధపద్దులను ప్రతిపాదిస్తూ మంత్రి ఇలా చెప్పారు "తృతీయ ప్రణాళికాంతమునకు రాష్ట్రములో 38 8 మిలియనులు వుంటారు. తృతీయ ప్రణాళికాంతమునకు పూటకు 18 ఔన్సుల కాయధాన్యాలు, తృణధాన్యాలు ఆహార ప్రమాణముగా వుండాలని ఉద్దేశించబడింది ఈ లేఖను రాష్ట్రానికి 72 లక్షల టన్నుల ఆహారధాన్యాలు కావలసి వుంటాయి అందువలన ప్రభుత్వము తృతీయ ప్రణాళికాంతమునకు 90 97 లక్షల టన్నుల ఆహారధాన్య వుత్పత్తిని సాధించే శక్తిని సమకూర్చుటకు కార్యక్రమం చేసుకున్నది ఈ విధంగా రాష్ట్రం తృతీయ ప్రణాళికాంతమునకూడా ఇతర రాష్ట్రాలకు మిగులు ఆహార ధాన్యాలను సరఫరాచేస్తూ వుండగలదు

తృతీయ ప్రణాళికలో ఇంతవరకు సాధించిన అభివృద్ధి తృప్తికరముగా వుంది,

రాష్ట్రంలోని వివిధ పరిశోధనా కేంద్రాలలో జరుగుతున్న పనిని వివరించి బియ్యం పరిశోధన కార్యక్రమమును గాఢతరము చేసేసంకల్పముతో కేంద్రప్రభుత్వము కేంద్ర, ప్రాంతీయ, ఉప కేంద్రాలను ఏర్పాటు చేయదలచుకున్నట్లు మంత్రి తెలియజేశారు

వ్యవసాయమంత్రి ఇంకా ఇలా చెప్పారు "ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం ప్రధానమైన ఆహారపంట రాజేంద్రనగర్‌లో కేంద్రబియ్యం పరిశోధనా కేంద్రమును, నెల్లూరులో సమర్పకోట, రుద్రూరు, రాజేంద్రనగర్ ప్రాంతీయ కేంద్రాలను, పూళ్ళ మరియు నెల్లూరులో ఉప కేంద్రాలను ఏర్పాటు చేయడంలో రాజేంద్రనగర్‌లో వెంకటగిరి నెల్లూరులో ప్రాంతీయ కేంద్రాలు, మచిలీపట్నములోని ఉప కేంద్రం 1963 సెప్టెంబరు 1 నుండి ఏర్పడినవి ఉపకేంద్రాలు 1964-65లో ఏర్పాటు అవుతాయి "వెన్నుపుటుగు" నిరోధక పరిశోధనకు సమస్యలను పరిశీలించుటకు 1964-65 లో తెనాలిలో బియ్యం పరిశోధనా కేంద్రమును ఏర్పాటు చేయదలచాము పరంగిబ్బల్లో "కోడుతెగులు" పరిశోధక రకాలు మార్చిన పరిశోధన కొనసాగుతోంది మేలు రకాల అభివృద్ధికిగాను రాయలసీమలో ఊటుకూరులోను, తెలంగాణాలో వైరా, దిండిలో పరిశోధన జరుగుతోంది

జొన్నల పరిశోధనకు ఇప్పటున్న పది పరిశోధనా కేంద్రాలకు తోడు 1964-65 లో నెల్లూరు జిల్లాలో మరొకకేంద్రమును ఏర్పాటు చేయనున్నారు జపాన్ రకాలతో కలిపి పరిరకాలనుగూర్చి పథకము, అక్కుర్ల అభివృద్ధిపథకము, దాళవాయంటకు పనికివచ్చే రకాల పరిశోధనా ఫలితాలు ప్రోత్సాహకరముగానే వున్నాయి వెరుకు, వరి నూనెగింజలు పిగాకులలో పరిశోధన తృప్తికరముగా వుంది "

వ్యవసాయపద్దుకు సంబంధించి మంత్రి ఇలా చెప్పారు: "వ్యవసాయ విశ్వవిద్యాలయం త్వరలోనే ఏర్పడనున్నది మూడు వ్యవసాయ కళాశాలలు, రెండు పశువైద్య కళాశాలలు, హార్టికల్చరు కళాశాల ఈ కొత్త విశ్వవిద్యాలయంక్రింద వుంటాయి ఇప్పుడు యమ్మిగనూరులోవున్న పశుకళాశాలగాక కృష్ణాజిల్లా మంటపాలలో ఒక వ్యవసాయపశుకళాశాల ప్రారంభమవుతుంది మరొక పశుకళాశాలను నూర్యాపేటలో ప్రారంభించే విషయం ఆలోచనలో వుంది "

వ్యవసాయ విస్తరణకు తీసుకున్న చర్యలను వివరించి 50 యుకరాలకు మించిన నాలుగు వున్నచోట విత్తనాలను విల్పచేయుటకు వ్యవసాయ పరికరాలను విల్పచేయుటకు విత్తనాల గిడ్డంగులను నిర్మించే కార్యక్రమం ఒకటివుందని వ్యవసాయమంత్రి చెప్పారు

ఎరువుల పరిస్థితిని వివరిస్తూ శ్రీ బలరామిరెడ్డి ఇలా అన్నారు

"1964-65 లో అమోనియం సల్ఫేట్ దూపములో 5,50,000 ల టన్నుల నత్రజనిత ఎరువులను వంపిణీ చేయదలచాము, భారత ప్రభుత్వాన్ని సాంద్ర వ్యవసాయ కార్యక్రమాలకు, ఎఫ్ సి ఐ పాగాకుకు ప్రత్యేకకోటాలు ఇప్పించవలసిందిగా అడుగుతాము

1964-65 లో రైతులకు ఆవసరాలకు ఇబ్బందిపడి వుండకుండ స్థానిక ఎరువులు అభివృద్ధికి, పచ్చిరొట్టలకు, పైర్ల రక్షణకు కూడా ప్రభుత్వము చర్యలు తీసుకుంటున్నది వ్యవసాయదార్లలో విమానంనుంచి మందుచల్లే పద్ధతికి ఆదరణ ఎక్కువగావుంది అందువలన ప్రభుత్వము రు 5 40 లక్షల ఖర్చుతో ఒక హెలికాప్టరును కొనదలచాము

వ్యవసాయ పరికరాలకు తగినంత ఇనుము, ఉక్కు కోటాలు పొందుటకు కేంద్రంతో ప్రయత్నిస్తున్నాము అధునిక వ్యవసాయ పరికరాల పంపిణీకి విరాళ పథకము అమలు జరుపు జిలాము ఇందుకుగాను రు 5 లక్షలు ఖర్చు అవుతుంది

సాంద్ర వ్యవసాయ కార్యక్రమం ఫలితాలు పశ్చిమగోదావరి జిల్లాలో చాలా ప్రోత్సాహకరముగా వున్నాయి అందువలన తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు చిత్తూరు, కర్నూలు, విశాఖపట్నం, పరకాగల్లు, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలు పదింటిలో 1963 ఖరీఫ్ తరువాతనుండి పరిష్కృత సాంద్రవ్యవసాయ కార్యక్రమం అమలుజరుపబడింది"

అనంతపురం, అదిలాబాద్ జిల్లాల్లో మెట్ట వ్యవసాయానికి, వాణిజ్యపంటల అభివృద్ధికి సంబంధించిన సాంద్రకృషి కార్యక్రమాలను మంత్రి వివరించారు

485 అయిల్ ఇంజనులు, 485 ఎలెక్ట్రిక్ మోటార్లు వంపిణీ విమిత్తము, ఋణ

(5-వ పేజీ చూడుడు)



కేంద్ర కార్మికశాఖమంత్రి శ్రీ సంజీవయ్యకు పార్లమెంట్ ఆంధ్రసభ్యులు ఇటీవల సన్మానం జరిపారు. కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ అధ్యక్షత వహించారు లోక్‌సభ సభాపతి సర్దార్ హుకుంసింగ్ పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్ సింగ్ సమాచారశాఖమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా, పార్లమెంటుసభ్యులు శ్రీ పెండెకంటి వెంకటసుబ్బయ్యగార్లను చిత్రంలోచూడవచ్చు.

టూర్పు పాకిస్తాన్‌కు బియ్యం దొంగరవాణా

(స్వకీయ విలేఖరి) భువనేశ్వర్, మార్చి 5 :

పశ్చిమ బెంగాల్ నుండి తూర్పు పాకిస్తాన్‌కు బియ్యం దొంగతనంగా రవాణా చేయబడుతున్నట్లు, ఈ దొంగరవాణాను అరికట్టుటకు చర్యలు తీసుకోబడుతున్నట్లు తెలుస్తోంది

ఈ ఖరీఫ్ సీజనులో ఇంతవరకు ఒరిస్సా నుండి పశ్చిమ బెంగాల్‌కు 35000 టన్నుల బియ్యం ఎగుమతి చేయబడగా, 24 వేల టన్నుల బియ్యం మాత్రమే దిగుమతి చేసుకోబడినట్లు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ రికార్డులలో లెక్కలు దాఖలాకు వచ్చాయి తక్కిన 11000 టన్నుల బియ్యం ఏమైనట్లు? ఇలా లెక్కలోకి రాకుండా నిల్వవుండే బియ్యం బ్లాక్ మార్కెట్లలో విక్రయించబడకుండాను, తూర్పు పాకిస్తాన్‌కు దొంగ రవాణా చేయబడకుండాను చూచేందుకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వము కొన్నిచర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి సి సేన్ ఆహార శాఖాధికారులు ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు ఒరిస్సా ప్రభుత్వ సరఫరాలశాఖ మంత్రి శ్రీ నీలమణి క్షోతాయ్, కార్యదర్శి శ్రీ పి కె చక్రవర్తి, ఒరిస్సా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బిజయ్ కుమార్ పాటిగార్లతో నిన్న ఉదయం చర్చలు జరిపారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీ నీలమణి రవుత్రాయ్ ఒరిస్సా ముఖ్యమంత్రి తరఫున పాల్గొన్నారు ఒరిస్సానుండి బియ్యం ఎగుమతి చేసేవారువివరాలు ఎగుమతి చేస్తున్నదీ, ఆ బియ్యం చేరవలసిన చోటు పేరు స్పష్టంగా తమ "ఇన్వాయిస్"లలో వ్రాయాలని శ్రీ పి సి సేన్ ఈ సమావేశంలో గట్టిగా కోరారు

పశ్చిమ బెంగాల్‌లో ఒరిస్సా బియ్యానికి వడ్లకు ధరలు నిర్ణయించబడినవి అదేవిధంగా పశ్చిమ బెంగాల్ బియ్యానికి, వడ్లకు ధరలు నిర్ణయించబడినవి. ఈ ధరల మధ్యవున్న తేడాను రద్దుచేసేందుకు నిన్నటి సమావేశంలో నిర్ణయించడమైనది ఫలితంగా ఒరిస్సా సాధారణ బియ్యం టోకు ధర యికపిదట మరుగు 1 కి రు 23లు 25 నయాపైసలుగా వుంటుంది ఇంతకుముందు మరుగు ధర రు 21 లు 75 నయాపైసలు

ఒరిస్సాబియ్యం ఎగుమతిదార్లను, పశ్చిమ బెంగాల్‌లో దిగుమతిదారులుగా నమోదుచేసుకునేందుకు పశ్చిమబెంగాల్ ప్రభుత్వము అంగీకరించినట్లు తెలుస్తున్నది ఈఏర్పాటు ప్రకారము ఒరిస్సాబియ్యం ఎగుమతివారులు తమ నిల్వలను పశ్చిమ బెంగాల్‌లో టోకువ్యాపారస్తులకు విక్రయించుకోవచ్చు, కాని, పశ్చిమబెంగాల్ ప్రభుత్వము నిర్ణయించిన నిల్వధరలకు నిలాటి దెబ్బలేకుండా వుండేధరలకు వీరు తమ నిల్వలను విక్రయించుకోవలసివుంటుంది ఒరిస్సానుండి పశ్చిమబెంగాల్‌కు బియ్యం ఎగుమతిచేయడంలో ఎదురయ్యే యిబ్బందులను తొలగించే విషయాన్నిగూర్చి కూడా చర్చించడమైనది

ఒరిస్సా రైసుమిల్లులయజమానులసంఘం ప్రతినిధులతో మాట్లాడుతూ, ఒరిస్సాబియ్యం నాణ్యత మెరుగవ్వాలని శ్రీ పి సి సేన్ వాక్కు వక్కాణించారు

ఇంగ్లీషులో సైన్సు పాఠ్యగ్రంథాలు

ప్రత్యేకసంఘం చేత తయారు: రాష్ట్రాలచే తర్జుమాకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, మార్చి 5:

సైన్సు పట్టభద్రులలో పాఠ్యగ్రంథాలను ఇంగ్లీషులో తయారు చెయిస్తున్నామని, ఇందుకు ఒక ప్రత్యేక సంఘం పని చేస్తున్నదని, ప్రాంతీయ భాషలలోనికి ఈ గ్రంథాలను తర్జుమా చేయించే నిమిత్తం రాష్ట్రాలకు పంపిస్తున్నామని నేడు రాజ్యసభలో విద్యామంత్రి శ్రీ చాగ్లా ప్రకటించారు

హిందీద్వారా సైన్సును బోధించడం సాధ్యం కాదా అని శ్రీ బి ఎన్ లాహిరీ ప్రశ్నించగా విద్యామంత్రి ఇట్లా సమాధానం ఇచ్చారు మంచి ఇంగ్లీషు పుస్తకాలను తర్జుమాచేయించి హిందీలో పాఠ్యగ్రంథాలను సిద్ధం చేయడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాము ప్రాంతీయ భాషలలో గూడా ఇట్టి పాఠ్యగ్రంథాల ప్రకటనను ప్రోత్సహిస్తున్నాము.

"పారిభాషిక పదాలకు సంబంధించి సాంకేతిక శాస్త్ర ఏకీయక పరిభాషా నిర్ణయ సంఘం రెండు నిఘంటువులను తయారుచేసింది. హిందీ పుస్తకాలలో ఆ పరిభాష పదాలనే ఉపయోగిస్తే, దేశంఅంతటా హిందీయే ప్రచారంలోకి వస్తుంది

అన్నిపుస్తకాలలోను ఒకే విధమైన బొమ్మలను ప్రకటించే పక్షంలో, ఆ పుస్తకాలను కోట్లసంఖ్యలో ముద్రించడం వీలై చౌకగా అందజేయడం సాధ్యం అవుతుంది కాదా అని శ్రీ టి ఎస్ ఏ చెట్టియార్ ప్రశ్నించగా, తమశాఖలో వున్నత స్థాయిలో పనిచేస్తున్న అధికారులకు ఈ సూచనను అందజేస్తామని శ్రీ చాగ్లా సమాధానం ఇచ్చారు

విశ్వ విద్యాలయ స్థాయిలో నిరవధికంగా ఇంగ్లీషులోనే శాస్త్ర విషయాలను బోధించడం ప్రభుత్వం విధానం అవునా, కాదా? అని డా తమ నిల్వలను పశ్చిమ బెంగాల్‌లో టోకువ్యాపారస్తులకు విక్రయించుకోవచ్చు, కాని, పశ్చిమబెంగాల్ ప్రభుత్వము నిర్ణయించిన నిల్వధరలకు నిలాటి దెబ్బలేకుండా వుండే ధరలకు వీరు తమ నిల్వలను విక్రయించుకోవలసివుంటుంది ఒరిస్సానుండి పశ్చిమబెంగాల్‌కు బియ్యం ఎగుమతిచేయడంలో ఎదురయ్యే యిబ్బందులను తొలగించే విషయాన్నిగూర్చి కూడా చర్చించడమైనది

ఒరిస్సా రైసుమిల్లులయజమానులసంఘం ప్రతినిధులతో మాట్లాడుతూ, ఒరిస్సాబియ్యం నాణ్యత మెరుగవ్వాలని శ్రీ పి సి సేన్ వాక్కు వక్కాణించారు

బొంబాయి వ్యాపారివద్ద ఉన్నతోద్యోగి లంచం

బొంబాయి, మార్చి 5 ఒక రాబడివన్నుకేసుకు సంబంధించిన అనేక ముఖ్యపత్రాలు, రు 33,000 ల ఖరీదైన కరెన్సీనోట్లు రాబడివన్నుశాఖకు చెందిన ఒక ఉన్నతోద్యోగి యింట్లో దొరికాయి ఇట్టి కేంద్ర గూఢచారినిస్తూ తాలుకు ప్రత్యేక విభాగంవారు వాటిని కనుగొని స్వాధీనం చేసుకున్నారు

బొంబాయిలోని ఒక పెద్ద వ్యాపారి ఆయనకు ఈ మొత్తాన్ని లంచంగా ముట్టచెప్పాడని తెలుస్తున్నది అధికారి రు 40,000 కావాలన్నాడని కాని చివరకు రు 33,000 లకు బేరం కుదిరిందని అంటున్నారు వ్యాపారి ఈ విషయాన్ని కేంద్ర గూఢచారి పోలీసుకు తెలియజేశాడు, వారు వేట్లపై వంతకాలు పెట్టిన తర్వాత వాటిని అధికారికి అప్పించారు

ఈ అధికారి ఇంట్లో దొరికిన పత్రాలు చాలా ముఖ్యమైనవి తెలుస్తున్నది వాటికోసం రెండేళ్లుగా వెదుకుతున్నారు ఇప్పుడు నోటి కాడ తెలిసింది కాబట్టి రాబడివన్ను ఎగవేతకు సంబంధించిన ఒక పెద్దకేసులో పెద్ద పెద్ద ఉద్యోగస్థులకు జోక్యం ఉన్నట్టు బైటపడవచ్చునని భావిస్తున్నారు (ఐ పి ఎ)

వంతెన ప్రమాదంపై ఏ.సి. చేతక్షణ దర్యాప్తు

శాసనసభలో ముఖ్యమంత్రి హామీ : ప్రమాదస్థలానికి కేంద్ర అధికారి ప్రయాణం

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాదు, మార్చి 5 : ఆలమూరు వంతెన నిర్మాణ ప్రాంతానికి తక్షణం వెళ్ళి, సోమవారంనాడు అక్కడ జరిగిన ప్రమాదాన్నిగూర్చి దర్యాప్తు జరపవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఏ సి సుబ్బారెడ్డిని కోరారు.

భారతప్రభుత్వంలోని డెప్యూటీ బ్రిడ్జి ఆఫీసర్ కూడా నేడు హైదరాబాదుకు వస్తున్నారు ఆయన ఇక్కడకు వచ్చినవెంటనే ఆలమూరుకు బయల్దేరారు ప్రభుత్వం ఉత్తర్వు చెస్తుందని, దర్యాప్తు ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సానుభూతిని ప్రకటించారు ప్రమాదం విషయమై వివరమైన దర్యాప్తుకు నివేదిక తాలుకు ప్రతినిధులకు సమర్పిస్తామని ఆయన శాసనసభలో హామీ యిచ్చారు

శాసనసభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ విధంగా ప్రకటనచేశారు

"మార్చి 2 వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటలకు డివిజనల్ ఇంజనీరు శ్రీ ఏ ఎస్ దామోదరం నాయుడు తమ స్నేహితుడు శ్రీ ఏ ఎస్ రాజాతో కలిసి వంతెన నిర్మాణపు ఏర్పాట్లు చూస్తున్నారు ఇంతలో హఠాత్తుగా వారు నిలబడి ఉన్న దూలంబారి నీటిలో పడిపోయింది

"ఈ దూలంతోపాటు ఆ 14 వ సంఖ్యం మీదనేనిలబడి ఉన్న మరో మూడు దూలాలు కూడా కూలిపోయాయి అక్కడ పనిచేస్తున్న అయిదుగురు కూలీలుకూడా నీటిపాలైనారు మొత్తం 7 మంది మరణించారు గాయపడిన ముగ్గురు కూలీలను కాకినాడ ఆస్పత్రికి తీసుకెళ్ళారు వారు కోలుకుంటున్నారని, గండం గడిచిందని తెలుస్తున్నది

వారు నిలబడివున్న బ్రాంకీలపట్టాలనుండి జారిపోవటంవల్ల ప్రమాదం జరిగినట్టు కనబడుతున్నది పరియైన కారణాన్నిగూర్చి సవిరంగా దర్యాప్తు చేయాలి రవాణా మంత్రిత్వశాఖ, (ఢిల్లీ)కు చెందిన డెప్యూటీబ్రిడ్జి ఆఫీసర్ నేడు హైదరాబాదుకువచ్చి ఆలమూరు వెళ్లనున్నారు వారివెంట హైవేస్ చీఫ్ ఇంజనీరుకూడా వస్తున్నారు"

వంతెన ప్రమాదంపై శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఒక వినతిని రామతీర్మానాన్ని ప్రతిపాదించారు శ్రీ ఏ పర్వేశ్వర రావు ఈ ప్రమాదాన్ని ప్రభుత్వం దృష్టికితెస్తూ ఒకతీర్మానం లేదనిశారు ముఖ్యమంత్రి పై ప్రకటన చేయగా సభాపతి శ్రీ బి సుబ్బారెడ్డి ఈ రెండు తీర్మానాలను త్రోసిపుచ్చారు

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ ఏ సి సుబ్బారెడ్డి నేడు శాసనపరిషత్తులో ఇదే మాదిరి ప్రకటన కావించారు

శాసనసభ చర్చనుండి అశ్లీలపదాల తొలగింపు

సభాపతి వుత్తర్వు

హైదరాబాద్, మార్చి 5 ప్రతిపక్షనాయకుడు శ్రీ పి సుందరయ్యగారు పునశ్చరణ చేసిన, సత్యాగ్రహులతో వ్యవహరించేటప్పుడు పోలీసులు వాడిన అశ్లీల పదములను చర్చనివి కిక్కమంచి తీసివేయాలని సభాపతి శ్రీ బి సి సుబ్బారెడ్డి ఆదేశించారు

బెంగుళూరు, మార్చి 4 తాము అడుగగలదనిన అనుబంధ ప్రశ్నలకు సభాపతి అనుమతి యివ్వనందుకు నిరసనగా మహారాష్ట్ర ఏకీకరణ సమితిసభ్యులు నేడు మైసూరు శాసనసభనుండి నిష్క్రమించారు

లోకసభలో ప్రకటన

నిన్న ఉదయం హెగ్గీనదిలో కూలిపోయిన ఐ ఎ ఎఫ్ విమానాన్ని గూర్చి రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ డి ఎల్. చవాన్ లోకసభలో ఒకప్రకటనచేశారు.

ఐ ఎ ఎఫ్ కు చెందిన ఈ పాకెట్ విమానం ఉదయం 10-20 గంటలకు బారక్‌పూర్ విమానాశ్రయంనుంచి బయలుదేరి, అతరువాత ఇదునిమిషాలకు విమానాశ్రయానికి సుమారు 1½ మైళ్ళు దక్షిణంగా హెగ్గీనదిలో కూలిపోయిందని శ్రీ చవాన్ తెలియజేశారు ఆ విమానంలో 20 మంది విమాన బల సిబ్బంది, ఇద్దరు పౌరులుగలరగి ఉద్యోగులు ఉన్నారు

అది బగోడ్ గ్రామ వెదుతుండగా ఈ ప్రమాదం సంభవించింది

ఇప్పటికి అందిన సమాచారాన్నిబట్టి ప్రమాదంనుంచి తప్పించుకుని బయటపడిన వారు ఎవరూ ఉండకపోవచ్చునని తెలుస్తోందని ఆయన చెప్పారు, "ఈతగాళ్ళు నదిగర్భంలో వెతుకుతున్నారుగాని, ఇంతవరకూ శవాలుఏవీ కనిపించలేదు, విమానం, మృతుల కళేబరాలు కూడా నిటిఅడుగున ఉన్నాయి" అని ఆయన వివరించారు

శ్రీ చవాన్ ఈ ప్రకటన చేయగానే, ఈ ప్రమాదాన్నిగూర్చి దర్యాప్తు జరిపేందుకు ప్రభుత్వం పార్లమెంటు సభ్యులతోనూ, నిపుణులతోనూ పార్లమెంటు సంస్థాన్ని ఒకటి నియమించాలని శ్రీ హెచ్ వి కామత్ (పి ఎస్. పి) కోరారు

ఐ. ఎ. ఎఫ్. విమాన ప్రమాదంపై దర్యాప్తు

నిబంధనల ప్రకారం సంఘం ఏర్పాటు : నదీగర్భంలో శవాలకోసం గాలింపు

న్యూఢిల్లీ, మార్చి 5:

నిన్న ఉదయం కలకత్తా శివార్లలో బారక్‌పూర్ విమానాశ్రయం విమానాన సంభవించిన విమాన ప్రమాదాన్ని గూర్చి విచారణ జరిపేందుకు విమానబల నిబంధనల ననుసరించి దర్యాప్తు సంఘం నియమించబడింది.

విమాన ఒలానికి చెందిన ఫెయిర్ చైల్డ్ పాకెట్ విమానం ఒకటి హెగ్గీనదిలో కూలిపోయి, అందులో ఉన్న మొత్తం 22 మంది మరణించారు

మరణించినవారిలో ముగ్గురు విమాన బల అధికారులు, 17 మంది విమానబల సిబ్బంది, ఇద్దరు విమానబలం సివిలియన్ ఉద్యోగులు కలరని రక్షణశాఖ జారీచేసిన పత్రికా ప్రకటన వివరించింది

గత 16 రోజులలో విమానబలానికి చెందిన విమానం ప్రమాదంపాలు కావటం ఇది రెండవసారి ఒక మేజర్-జనరల్, ఒక బ్రిగేడియర్ సహా 13 మందితో ఐ ఎ ఎఫ్ ఇన్వాసిన్-14 విమానం గత వారం 17 వ తేదీన జమ్ము ప్రాంతంలో అదృశ్యమైంది దాని ఆచూకీ ఇంతవరకూ తెలియలేదు.

నిన్నటి ప్రమాదంలో మరణించినవారిలో ఐదుగురు విమాన సిబ్బంది అని పత్రికా ప్రకటన తెల్పింది వారిపేర్లు స్క్వాడ్రన్ లీడర్ ఎ వి డి శెమోన్, ఫ్లయింగ్ ఆఫీసర్ ఎస్ ఎస్ ఘోష్, ఫ్లైట్ ఆఫీసర్ టి పి పాకర్, వారంట్ ఆఫీసర్ వి రామకృష్ణన్ (ఫ్లయిట్ ఇంజనీర్), సర్జెంట్ హెచ్ శుక్లా (నేవిగేటర్)

విమానం సిబ్బంది కుటుంబాలను, ప్రయాణీకుల కుటుంబాలకు ఈ విషయం తెలియజేస్తున్నారు

విమాన సిబ్బందికాక, దుర్మరణం పాలైన ఇతరులు ఫ్లయిట్ సర్జెంట్ కె కె సేన్ గుప్త, కార్పొరల్ జగదీశ్ ప్రసాద్ శైస్వాల్, కార్పొరల్ మానిక్ చంద్ర సనన్, ఎ సి ప్రీతంసింగ్ పందు, ఎ సి రాస్ అహీమ్ రహజన్, ఎ సి కార్పమిదుల్, ఎ సి ఉపేందర్ కుమార్ కపానీ, ఎ సి దల్జీత్ సింగ్, ఎ. సి మధుకర్ త్రంబక్ జాదవ్, ఎ సి అమల్ కృష్ణ బిస్వాస్, కార్పొరల్ జె సి దీక్షిత్, ఎ సి కిరత్ కుమార్ నందూలాల్ పటేల్, కార్పొరల్ టి జి నారాయణ మూర్తి, కార్పొరల్ బాల్‌రాజ్ వర్మ, ఎ సి అశోక్‌కుమార్ సేన్ గుప్త, వెయిటర్ శ్రీ సుబోధ్‌దాస్, లన్డ్రర్ శ్రీ ఎస్. కె. ఆర్కార్

రక్షణశాఖకు మరో రెండు పరిశ్రమలు

న్యూఢిల్లీ, మార్చి 5: 1964-65 లో రక్షణశాఖ రెండు పబ్లిక్ కంపెనీలను ప్రారంభించబోతున్నది. ఇందులో ఒకటి భూమి త్రవ్వకపు యంత్ర నిర్మాణానికి, రెండోది ఆర్వో-748 విమానాల నిర్మాణానికి సంబంధించి ఏర్పాటుచేయబడగలవని తెలియవస్తున్నది.

1964-65 లో ఈ రెండు కంపెనీలను నెలకొల్పడం జరిగితే, వీటితో సహా రక్షణశాఖ ఆధీన నడుస్తున్న కంపెనీ సంఖ్య 8 అవుతుంది

ఇప్పుడు ఏర్పాటు చేయాలనుకుంటున్న భూమిత్రవ్వకపు యంత్రాల కర్మాగారంలో భూమి త్రవ్వకపుభారీయంత్రాలు, మైనింగు యంత్రాలు, వరికరాలు తయారుచేయబడతాయి

ఇది ఇట్లావుండగా మిగ్-21 రకం విమానాల ప్రాజెక్టుకు సంబంధించి భారత ఇంజనీర్ల బృందంవారు మూడు నివేదికలను తయారుచేసి సమర్పించినట్లు తెలియవస్తున్నది సోవియట్ నిపుణుల సహకారంతో ఈ నివేదికలు తయారుచేయబడినట్లు, ప్రభుత్వం ప్రస్తుతం వీటిని పరిశీలన చేస్తున్నట్లు తెలుస్తున్నది. (ఐ. పి. ఏ)

ఆంధ్రపత్రిక. సచిత్రవారపత్రిక చందాదారులకు విజ్ఞప్తి

1-3-1964 నుండి దినపత్రిక 27-3-1964 నుండి సచిత్రవారపత్రికల చందా రేట్లు ఈ క్రింది విధముగా పెంచబడినవి కావున సదరు తేదీలనుండి చందాలు పంపువారు క్రొత్త రేట్లుప్రకారం పంపగలరు

ఇప్పటికే చందాలు చెల్లించియున్నవారికి క్రొత్త రేట్లుప్రకారం వారి వారి చందా గడువు తేదీలు సవరింపబడినవి మా చందాదార్లు ముఖ్యముగా గుర్తించగలరు.

★ చందా వివరాలు ★

దినపత్రిక (పోస్టుద్వారా)		సచిత్రవారపత్రిక	
సంవత్సర చందా	32-00	ఎడి ప్రతి	0-30
6 నెలలు	16-00	సంవత్సర చందా	15-60
3 నెలలు	8-00	6 నెలలు	7-80

మేనేజరు,
ఆంధ్రపత్రిక

హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీ, ఆవడి (మద్రాసు-54)

[రక్షణ మంత్రిత్వ శాఖ]

దిగువ తెలిపిన శాఖలయందు వివిధ సాంకేతిక ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి

హెవీ మెషీన్‌షాప్, ప్రొడక్షన్ ప్లానింగ్ డిపార్టుమెంటు, టూల్‌రూము, మెకానికల్ మెయింటెనెన్స్, ఇన్‌స్పెక్షన్, లైట్‌మెటీన్ షాప్, హీట్‌ట్రీట్‌మెంట్, మెకానికల్ టెస్ట్ లేబరేటరీ, మెటీరియల్ కంట్రోల్ అండ్ ప్లానింగ్, జిగ్ & టూల్ డిజైన్, షీట్ మెటల్ షాప్, పేట్ ఫాబ్రికేషన్, డ్రాయింగ్ ఆఫీసు, ఫోర్జ్ షాప్, అసెంబ్లీ లైన్ మరియు ట్రైనింగ్ డిపార్టుమెంట్

I 21 ఫోర్‌మెన్ జీతము రు 450-25-575-ఇబి-25-650 అర్హతలు మరియు అనుభవము మెకానికల్/ఆటోమొబైల్/మెటలార్జికల్ ఇంజనీరింగు డిగ్రీతో 5 సంవత్సరములు అనుభవము ఉండవలెను లేక గుర్తింపబడిన ఇంజనీరింగుసందు డిప్లొమాతో 7 సంవత్సరములు అనుభవం వుండవలెను లేక ఇంటర్‌మీడియట్‌యందు సైన్సువదివి గుర్తింపబడిన అప్రెంటిస్‌షిప్ కలిగి ఉద్యోగమునకు సంబంధించిన వాటియందు 7 సంవత్సరములు అనుభవం వుండవలెను అనుభవము ముఖ్యము (ఎ) హెవీ మెషీన్‌షాపు పెద్ద పరిమాణము గల హొరిజంటల్ బోరర్, వర్టికల్ టర్నింగ్ మరియు బోరింగ్ మిల్స్‌నందును ప్లానోమిల్లర్స్ మరియు ఆ విధమైన మిషీనులయందు అనుభవం వుండవలెను జాబ్ సెట్టింగ్, కటింగ్, స్పీడ్స్ మరియు ఫీడ్స్ యందు పరిజ్ఞానంవుండవలెను (బి) ప్రొడక్షన్ ప్లానింగ్: ప్రొసెస్ ప్లానింగ్, లేబర్ మరియు మెటీరియల్ ఎస్టిమేటింగ్ నందు అనుభవం వుండవలెను జిగ్ మరియు టూల్ ప్రొక్షీను యందు పరిజ్ఞానం వుండవలెను (సి) టూల్‌రూము మోడరన్ టూల్‌రూమునందు టూల్ మేనింగుఅనుభవం వుండవలెను టూల్ రూము యందు జిగ్ బోరర్స్, గ్రైండర్స్, లాప్డ్ కల్ ప్రొఫైల్ గ్రైండర్స్ వగైరా మెషీనులందు పరిజ్ఞానంవుండవలెను (డి) మెకానికల్ మెయింటెనెన్స్: ఇన్‌స్పెక్షన్, ఇన్‌స్పెక్షన్ గేజస్/ఇన్‌స్ట్రుమెంట్స్ సవీస్ యంత్రాగారములందు ఉపయోగము ఆటోమొబైల్ మరియు మెకానికల్ కంపోనెంట్స్‌యందు అనుభవం వుండవలెను క్వాలిటీ కంట్రోల్ టెక్నిక్స్, మెటలర్జీలో పరిజ్ఞానం వుండవలెను (యఫ్) లైట్ మెషీన్ షాప్, టర్రెట్ మరియు ఆటోమాటిక్స్, ప్రొడక్షను మిల్లింగ్ మరియు గ్రైండింగ్, గియర్ కట్టింగ్, హాబింగ్ మరియు గియర్ (గ్రైండింగ్ మెషీన్స్)యందు అనుభవం వుండవలెను మెషీనులందు జాబు సెట్టింగు మరియుస్పీడ్స్ మరియు ఫీడ్స్‌నందు పరిజ్ఞానం వుండవలెను (జి) హీట్ ట్రీట్‌మెంట్ ఫర్నేస్ మరియు ఆల్టర్నేటివ్ హీట్ ట్రీట్‌మెంటు అనుభవంవుండవలెను మెటలర్జీ సంబంధమైనయందు గీయర్స్, షాఫ్ట్స్ మరియు మెషీన్‌మెషీను భాగములకు హీట్ ట్రీట్‌మెంటు నిచ్చుటలో పరిజ్ఞానం వుండవలెను (ఎచ్) మెకానికల్ టెస్ట్ లాబొరేటరీ మెటలర్జికల్ టెస్టింగ్స్ మరియు పెర్రస్ మరియు నాన్ ఫెర్రస్ మెటల్స్ టెస్టింగ్‌నందు అనుభవము వుండవలెను హీట్ ట్రీట్‌మెంట్ ప్రొసెస్ మరియు బల్లాయ్ స్టీలు, కాస్టింగ్స్ మరియు టూల్స్ వగైరా ముడి పదార్థములను ఫిజికల్, కెమికల్, మెటలోగ్రాఫిక్ టెస్ట్‌నందు పరిచయము వుండవలెను (ఐ) మెటీరియల్ కంట్రోల్ మరియు ప్రొసెజర్ ఇంజనీరింగు ప్రొడక్షను మెటీరియల్ దేశములో లభించు విధము, వాటి స్థానము తెలిసియుండవలెను ఆఫీసు డ్రాయింగు నందు పరిచయము వుండవలెను (జె) జిగ్ మరియు టూల్ డిజైన్ పెద్ద ఇంజనీరింగు ఫ్యాక్టరీయందు జిగ్స్‌టూల్స్‌యందు తయారు మరియు డిజైనయందు అనుభవంవుండవలెను (కె) షీట్ మెటల్ షాప్ షీట్ మెటల్ పని యందును, గులోటిన్ షియర్స్, ప్రెస్ బ్రేక్స్, మెకానికల్ మరియు హైడ్రాలిక్ ప్రెస్సులు, స్పైన్ బెండింగ్ మెషీనులయందు అనుభవం వుండవలెను వెల్డింగ్, బ్రేజింగ్ మరియు పెర్రస్ నాన్ పెర్రస్‌యందుస్పాట్‌వెల్డింగ్ టెక్నిక్ తెలుసుకొనివుండవలెను (ఎల్) ఫ్లేట్ ఫాబ్రికేషన్ ప్లేట్స్ ఫాబ్రికేషన్‌లయందును, ప్రొఫైల్ ప్లేట్స్ కట్టింగ్ మెషీన్స్ మల్టి హెడ్ మరియు సింగిల్ హెడ్ ఎనిచేయుంయుట యందు అనుభవం వుండవలెను షేరింగ్ మెషీనులు, ఎలెక్ట్రికల్ ఆర్క్ వెల్డింగు స్టడ్ వెల్డింగ్ ప్రెస్‌బ్రేక్స్ మరియు హైడ్రాలిక్ ప్రెస్‌నందు అనుభవము వుండవలయును (ఎమ్) డ్రాయింగ్ ఆఫీసు మెకానికల్ ఆఫీసు డ్రాయింగు నందును వస్తువుల స్థానముయందును అనుభవం వుండవలెను (ఎన్) ఫోర్జ్ షాప్ హామర్ & హైడియం టెక్నికాంటర్ బ్లో హామర్, ఫ్రీ ఫోర్జింగ్ హామర్స్ మరియు టిమ్మింగ్ ప్రెస్‌లందు అనుభవం వుండవలెను వేడిగల కొలిమియందు, ఫోర్జింగ్ మెటలర్జీ, బ్లాక్‌స్మిత్ పరికరములు తయారు చేయుటయందు పరిజ్ఞానం వుండవలెను (ఒ) అసెంబ్లీ ఆటోమొబైల్‌గియర్‌బాక్సులు, ఇంజనులుమరియుఎలెక్ట్రికల్‌ఎక్విప్‌మెంట్‌వగైరాలయందు అసెంబ్లీ సురియు తనిఖీ చేయుటయందు అనుభవము (పి) రెయిలింగ్ ప్లానింగ్, డెవలప్‌మెంట్ కో-ఆర్డినేషన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ ఇండస్ట్రియల్ రెయిలింగ్ స్కీము ప్రోగ్రాములు, వ్యక్తిగతముగను, ఆర్మీ జాబ్స్ ఆపరేటివ్స్ మరియు జూనియర్ సూపర్‌విజన్‌యందు అనుభవం వుండవలెను.

II. 37 అసిస్టెంట్ ఫోర్‌మెన్ జీతం రు 370-20-450-25-500 అర్హతలు మరియు అనుభవము ఫోర్‌మన్‌కు వలె యుండును లయితే కనీసము 3 సం॥ 5 సం॥ అనుభవం కలిగియుండవలెను డిగ్రీ/డిప్లొమా పాంది అప్రెంటిస్‌గా వుండవలెను

III 20 ఫోర్‌మెన్ గ్రేడ్ I జీతము రు 335-15-485 అర్హతలు మరియు అనుభవం ఫోర్‌మన్‌వలె వుండవలెను అయితే డిగ్రీ/డిప్లొమా పాంది అప్రెంటిస్‌నందు 2 నుండి 4 సం॥ల అనుభవము

IV 20 ఫోర్‌మెన్ గ్రేడ్ II జీతము రు 250-10-290-15-380 అర్హతలు, అనుభవము ఇంజనీరింగ్ డిప్లొమా కలిగియుండి 2 లేక 3 సం॥ అనుభవములేక ఇంటర్మీడియట్‌లో సైన్సు ప్రధానాంశముగా చదివి గుర్తింపబడిన అప్రెంటిస్‌చేసి 2 లేక 3 సంవత్సరము అనుభవము

పైన తెలుపబడినవన్నియుండు ప్రత్యేకానుభవమును కలిగి తగిన అర్హతలు యున్నయెడల పైనిబంధనలయందుఉద్యోగాధికారి అర్హతలందు సడలింపవచ్చును, అభ్యర్థులు భారతదేశమున ఎక్కడయినను పనిచేయుటకు సంసిద్ధులుగా నుండవలయును అన్ని యోగ్యతలు సమానముగా నుండిన షెడ్యూలుకులము తెగల అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును అన్న ఉద్యోగాలకు గరిష్ఠవయః పరిమాణము 1-2-64 నాటికి 35 సం॥లు షెడ్యూలుకులము/తెగల అభ్యర్థులకు 5 సం॥లు సడలింపబడును కేంద్ర, రాష్ట్ర, క్వాసీ గవర్నమెంటు ఉద్యోగులు తమ తమ యజమానులద్వారా దరఖాస్తులు పంపవచ్చును వారికి వయః పరిమాణములేదు

అన్ని ఉద్యోగములు తాత్కాలికముగనుండి కొలదికాలమునకు శాశ్వతముచేయబడును అన్ని ఉద్యోగములకు కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారము అలవెన్సులు ఇవ్వబడును దీనితో పాటు ఉచితముగ అనర్హనిష్ట్ క్వార్టర్స్ (మున్సిపల్ మరియు ఇతర పన్నులు ఉచితము కాదు) అభ్యర్థి పనిచేయ యోగ్యమైన కేటగిరీలకు ఇవ్వబడును లేనియెడల దానికిబదులుగా ఏర్పరచిన ప్రకారము అలవెన్సు యివ్వబడును పైకుటుంబాన అభ్యర్థులు ఒక సంవత్సర కాలము ప్రొబేషన్‌లో నుండవలయును. ఉద్యోగమునచేరు ముందుగా సివిల్ సర్జన్‌వద్దనుండి తీసుకొనబడిన ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌ను దాఖలు చేయవలయును డిస్పార్టుమెంటల్ నిబంధనల ననుసరించి ప్రమోషనులకు అవకాశములును, మరియు సెలెక్ట్‌కాబడిన అభ్యర్థులకు ట్రెయినింగ్ నిమిత్తము పనిచేయుటకు సంసిద్ధులగా నుండవలయును అర్హతగల అభ్యర్థులకు మరియు అర్హతగల అభ్యర్థులకు పెద్దమనస్సుతో పరిశీలించబడును

దరఖాస్తులు, జనరల్ మేనేజరు, హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీ, ఆవడి (మద్రాసు) వారి వద్ద లభించు నిర్ణీతమైన ఫారములలోనే పంపవలెను.

ఆ ఫారములు కావలసినవారు స్వంత చిరునామాతో 9"×4" గల స్టాంప్‌డ్ కవరును జనరల్ మేనేజర్, హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీ, ఆవడి (మద్రాసు) వారికి పంపి 23-3-64 తేదీవరకైనా, ఆ లోపలగాని తెప్పించుకొనవచ్చును

ఇంతకుముందుగనే ఉద్యోగమువగల అభ్యర్థులు జనరల్ మేనేజరు, హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీ, ఆవడి, మద్రాసు వారికి చెందునట్టి తీయబడిన క్రాస్ పోస్టల్ ఆర్డరు రూ 5 విలువగలిగిన దానితోబాటు (షెడ్యూలు కులము/తెగలకు రు 1-25) తమ దరఖాస్తులను 1964 మార్చి 30 తేదీలోపల చేరునట్లు పంపవలెను ప్రస్తుతకే ఉద్యోగములోను వుండి, ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి యందు రిజిస్టరు చేసికొనియున్న అభ్యర్థులు ఒక దరఖాస్తు నకలును ఆయా ఎక్స్‌ఛేంజిలకు పంపవలెను డిపార్టుమెంటునందు గల అభ్యర్థులు తమ దరఖాస్తులను తమ అధికారుల ద్వారా పంపవలెను అట్లు పంపని దరఖాస్తులు పరిశీలించబడవు

తక్కిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆటెస్టుచేయబడిన సెర్టిఫికెట్స్/సర్టిఫికేట్లను కూడా తాము రిజిస్టరు చేసుకొనిన ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజివారికి పంపవలెను రిజిస్టరు చేయించుకొనని అభ్యర్థులు వెంటనే తమ పేర్లను సమీపమునందున్న ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిలో రిజిస్టరు చేసికొని, తమ దరఖాస్తులను దాఖలు చేసుకొనవచ్చును ఈ నిబంధనల ప్రకారము పంపబడని దరఖాస్తులు యేమాత్రము పరిశీలించబడవు ఏవిధమైన కాన్వాసింగ్ సేకరించుట అనర్హతగా భావింపబడును

DA-I (1771)/63

నందిగామ సమితి మౌళా ఉత్సవాలు

నందిగామ, మార్చి 3 నందిగామ పంచాయతీ సమితి ఆధ్వర్యాన ఇక్కడ ఫిబ్రవరి 27, 28, 29 తేదీలలో మౌళా ఉత్సవము జరిగినది అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రదర్శనములు, వివిధ రకాల పోటీలు నిర్వహించబడినది

మొదటి రోజున ఉత్సవాలకు శ్రీ అడుసుపల్లి సూర్యనారాయణరావు అధ్యక్షత వహించారు శ్రీ ఎస్ ఎ పి ప్రసాద్ జాతీయ ఎఖాన్ని ఆవిష్కరించారు శ్రీ వెంకటప్పయ్య బృందం వారు నాదస్వర కచేరీ జరిపారు రెండవరోజు ఉదయం ఉత్తమ పశువుల ఎన్నిక జరిగినది మూడవ రోజుఉదయం రైతులు వ్యవసాయోపకరణ జరిపారు రాత్రి శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో నటి శ్రీమతి మీనాకుమారి వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పంచారు అనంతరం కుమారి రమణ, నారాయణమూర్తి గార్లు లలిత సంగీత కచేరీ చేశారు

భువనేశ్వర్, మార్చి 4 రాష్ట్రంలో డాక్టర్లు లేని ఆస్పత్రులు 113 వున్నాయనీ, తమస్వంత జిల్లా అయిన గంజామ్ జిల్లాలోనే 17 ఆస్పత్రులలో డాక్టర్లులేరని ఒరిస్సా ఆరోగ్యశాఖమంత్రి డా పి వి జగన్నాథరావు నేడు శాసనసభలో చెప్పారు (స్వ వి)

* వర్గ ప్రకటనలు *

కావలెను

మెడికల్ మార్పరింగ్ పెండెంటుకు బదులుగాను మరియు సర్జికల్ నికలాజికల్ [illegible] ట్రిక్ అప్రెంటిస్‌లుగనుకలిగిన అనుభవ పరులైన వైద్యులు కావలెను. నంత త్వరలో చేరగల [illegible] పెన్ ప్లాక్, ఎం డి, ఎస్ ఎస్ / జర్మనీ, బేయర్ ఆస్పత్రి, చీరాల/గుంటూరుజిల్లా

కావలెను

"శ్రీకాకుళముజిల్లా, బొబ్బిలి, [illegible] మినహా బాలికా మాధ్యమిక పాఠశాలలో 1964-65 నుండి ప్రాథమికోపాధ్యాయురాలుగా పనిచేయుటకు అనుభవము కలిగిన క్వాలిఫైడ్ టీచర్లు (లెక్చరర్లు) [illegible] ఎ బి ఇడి [illegible] బి ఇడి కరస్పాండెంటు [illegible] సంపుచు దానివకలును రాజమండ్రి [illegible] వారికికూడపంపవలెను",

ప్రకటన

కందుకూరు పంచాయతీ

నెల్లూరుజిల్లా, కందుకూరు పంచాయతీ ఆఫీసువద్ద తే 9-3-64 ది ఉదయము 9 గం॥ నుండి యీ క్రింది యీలములు, పెండర్లు జరుగును.

(1) 1964-65 [illegible] పంచాయతీ బస్సుస్టాండు [illegible] బండ్లదొడ్డు [illegible] కూరగాయల మార్కెట్టు, జంతువధ [illegible] మార్కెట్టు, నందురుసుము [illegible] పన్ను

(2) కూరగాయల మార్కెట్టు నందలి గదు అను [illegible] కు యిచ్చుట

(3) రోడ్డు వనులకు, వళువులమేత నన్నయి చేయుటకు పెండర్లు

పరమలు పంచాయతీ కార్యాలయమునందు తెలిసికొనవచ్చును

(సం) బి. వి. రమణయ్య
ఎగ్జిక్యూటివు ఆఫీసరు

భారత ప్రభుత్వము

ఆహార వ్యవసాయమంత్రిత్వశాఖ

నెం 6 (14)/63.(డిస్పోజల్)సెంట్రల్ స్టోరేజి డిపో శాఖపట్నము పోర్టులో పనికిరాని గోతములు, టార్పాలిన్లు, స్క్రాప్ బక్కెట్లు [illegible] తాళములు, [illegible] రుచపలు, హాఫ్ బరెల్స్ [illegible] రేపరు వగైరాలకు రిజనల్ డైరెక్టర్ (పుడ్), [illegible], మద్రాసు వారిచేత [illegible] స్టాంటు [illegible] డైరెక్టర్ (డిపో) విశాఖపట్నము [illegible] 6-3-1964 న తేది ఉ॥ 11 గంటలకు [illegible] డిపో డైరెక్టరు (డిపో) [illegible] వారి ఆనువద్ద వేలమునందు విక్రయింపబడును పాడాయల తాలితా మరియు [illegible] షరతులు, నిబంధనలు అనే స్టాంటు డైరెక్టర్ (డిపో)విశాఖపట్నమువారి దగ్గరనుంచి ఉచితముగాపొందవచ్చును

DA-XIX(609)/63

టెండర్లు కావలెను

ధనము [illegible] పెట్టుకలిగియుండు [illegible] చిత్రములతోకూడా పటించగలిగిన [illegible] కావలెను [illegible] గలవారు [illegible] ప్రాయండి

[illegible] ఆపరేషన్,
12 [illegible] రోడ్, మద్రాసు-18

వర్గ ప్రకటనలు

మీ వ్యాపారాభివృద్ధికి ఏజెంట్లు కావలసినా, భాగస్థులు కావలసినా, మీరు సరుకులు, స్థలాలు, పొలాలు, యంత్రాలు, పశువులు వగైరా విక్రయింపదలచినా, వేలం వేయదలచినా, కొనదలచినా, దురదృష్టవశాత్తు మీ రికార్డు, పశువులు, పిల్లలు వగైరా కనుబడకుండాపోయినా, అద్దెలకు యిండ్లు, స్థలాలు కావలసినా, మరణ వార్తలు గాని, శుభవార్తలు గాని చేయదలచినా, పత్రికాముఖమున బంధుమిత్రులకు కృతజ్ఞత తెలుపదలచినా, ఏలుపు ఆందజేయ గోరినా, ఆంధ్రపత్రికలో వర్గ ప్రకటనలక్రింద ప్రకటించండి.

లైను ఒకటికి ఛార్జీ	రు 1-25
కనీసపు ఛార్జీ	రు 5 00

వివరములకు
అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్,
ఆంధ్రపత్రిక, మద్రాసు-1

1963-64
పదరాసు రేసులు
(S 11 C రేసింగ్ [illegible] ప్రకారం)
ఆదివారం [illegible] మార్చి 1964
[illegible] హాస్పిటల్ కప్
మద్రాసు ఏరియా కప్
పోలీస్ కప్



ఢిల్లీ రాష్ట్రపతిభవన్‌లోని మొగల్‌గార్డెన్సు దృశ్యం

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, మార్చి 5: శ్రీ కొత్తూరు పీతయ్యగున్నూ, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

1 వన్నబియ్యం	67/70
2. దొడ్డుబియ్యం	57 60
3 అక్కుళ్ళబియ్యం	
4 నంబరు19 బియ్యం	
5. గొటి బియ్యం	
6 నెం 24 బియ్యం	
11 తెల్ల జొన్నలు	48/52
12 వాస్తి జొన్నలు	38/42
13 పచ్చ జొన్నలు	39/42
14 పసుపు	140/154
15 కందులు	72/77 50
16 ఎర్రకందులు	65/72
17 పెసలు	65/70
18 మినుములు	65/72
19 లంకలు	
20 శనగలు	59/60
21 ఉలవలు	36/37
22 శెనగ	63/71
23 మిర్చి	160/225
24 విత్తనపండు	60/80
25 ఉలిగడ	16/19 50
26. గోధుమలు	72/75
27. కిరగోధుమలు	63/64
28 మక్క గోధుమలు	62/63
29 కుసుమలు	54/57
30 నువ్వులు	120/135
31 ఇలాతి పలుకు చి	80/85
32 ఇలాతి పప్పు పెద్దది	120/122
33 ఆముదాలు	63/64
34 పత్తి గింజలు	38 40
35 నూవె	19 25
36 పెద్ద కందిపప్పు	100/103
37. చిన్న కందిపప్పు	90/96
38 పెసరపప్పు	94/97
39 శనగ పప్పు	93/100
40. నీస శనగ పప్పు	72/75
41 మినపప్పు	84/00
42 లంక పప్పు	76/00
43 ధనియాలు	125/135
44 ఇలాతికాయ	65/75

వెండి మార్కెట్

హైదరాబాద్, మార్చి 5 మహమ్మదాబాదు వులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890

1 వెండి 1కిలోగ్రాము	రు 260-00
2 వెండి 10 గ్రాములు	రు. 2-65

మరాఠీ మాట్లాడే ప్రజలపట్ల నిర్లక్ష్యం

బెంగుళూరు, మార్చి 4 మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో మరాఠీ మాట్లాడే ప్రజలను ప్రభుత్వము 'క్ష'లో నిర్లక్ష్యం చేస్తున్నదని, మైసూరు రాష్ట్రంలో ఇంక ఉండడము వారికి అసాధ్యమవ మహారాష్ట్ర ఏకీకరణ సమితి సభ్యుడు శ్రీ కదమ్ మొన్న శాసన సభలో ఆరోపించారు అందుపై మైసూరు ఆర్థిక మంత్రి శ్రీ జెట్టి మాట్లాడుతూ, కదమ్ ఆరోపణ మరాఠీ చాలా ఏండ్లుగా చేస్తున్న వాదము తప్ప మరేమీ కాదని, మైసూరులో ఉండడము సభ్యునికి ఇష్టము లేకపోతారేమో నామా ఇవి మాహారాష్ట్రకు పోవచ్చని అన్నారు మహారాష్ట్ర ఏకీకరణసమితి కోరుకున్న ప్రాంతాలతో కూడా పోతానని శ్రీ కదమ్ ఆర్థిక మంత్రికి సమాధానంగా చెప్పారు

క్రీడారంగం:

మార్చి 27 న ఆనంతపూర్‌లో ఇరానీ ఎస్ కెటెల్ పోటీ

అనంతపురం మార్చి 5: ప్రాంతీయ ఇరానీకప్ క్రికెట్ పోటీలు మార్చి 27 నుంచి నాలుగు రోజులపాటు ఇక్కడ నడుస్తాయి ఇందులో రంజీ ట్రాఫీపోటీలలో నెగ్గిన జట్టుకు తక్కిన భారత దేశపు మొత్తపు జట్టుకు పోటీ జరుగుతుంది

అనంతపూర్ స్టేడియం సంఘ కార్యదర్శి [illegible] ఈ పోటీని ఏర్పాటు చేయడానికి నిర్ణయించింది

అనంతపూర్ స్టేడియం 'సంజీవరెడ్డి స్టేడియం' అని పేరుపెట్టాలని కూడా వీరు నిర్ణయించారు

జాతీయ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలు

న్యూఢిల్లీ, మార్చి 4 జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలో బెంగాల్, మధ్యకోసల్ జట్టుల మధ్య ఆట నేడు డ్రాగా అంతమైంది ఇందులో ఎవరు ఎవరికి గోలు కొట్టలేకపోయారు రేపు తిరిగి వీరి ఆట జరుగుతుంది

ఇంకో ఆటలో బోపాల్, రాజస్థాన్‌ను ఓడించింది

బందరులో బియ్యం ధరల తగ్గుదల

ఎగుమతులకు పరిట్లుకై మిల్లర్ల విజ్ఞప్తి

బందరు మార్చి 4 కృష్ణా జిల్లాలో బియ్యానికి టోకు, చిల్లర ధరలు నిర్ణయించి ఈ నెల 1వ తేదీనుండి అమలు జరిపేందుకు కలెక్టరు పూనుకున్న ఫలితంగా ఇక్కడ బియ్యం ధరలు తగ్గాయి

10 రోజుల వాటికి నేటికి 74 కిలోల బియ్యం బస్తా ధర రు 2లు తగ్గింది ఉప్పుడుపు బియ్యం బస్తా ధర రు 50 నండి రు 47— 50 వరకు, రు 48లకు తగ్గింది వచ్చి బియ్యం బస్తా ధర రు 52లనుండి రు 50 లకు తగ్గింది వాడకం దార్లకు, కొద్ది తేడాతో, కలెక్టరు నిర్ణయించిన ధరలకు బియ్యం అమ్ముతున్నారు ధాన్యం కొనటం నిలిపి వేసినట్లు మిల్లర్లు, వారి సంఘాలు ప్రకటించినా, లంగా దళారీల ద్వారా రైతులకు అప్పుగ ఇచ్చిన సొమ్మును రాబట్టుకునేందుకు ఏల్లలకు వచ్చిన ధాన్యాన్ని (74 కిలోల బస్తా రు 26 లకు) కొనక తప్పటం లేదని చెప్పుకుంటున్నారు

ప్రభుత్వానికి 'లేవీ' ప్రకారం పూర్తిగా కోటాను ఇచ్చినా తమ స్టైలేటు ఎగుమతులకు పర్మిట్లు రావటం లేదని కినుక వెంటనే పర్మిట్లు వచ్చేట్లు చూడవలసిందిగా కలెక్టరుకు స్థానిక మిల్లర్లు కొందరు విన్నవించుకున్నట్లు తెలిసింది

ధర అదుపుకు ప్రభుత్వ చర్యలు

శాసన మండలిలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 4 • ఆహార ధాన్య ధరలను ఒక స్థాయిలో ఉంచటానికి గాను జాతీయాభివృద్ధి మండలి చేసిన సూచనల అనుసరించి ప్రభుత్వము తీసుకున్న చర్యలను నేడు శాసన మండలిలో ముఖ్య మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి వివరించారు

ముఖ్యమంత్రి ఇలా చెప్పారు "భారత ప్రభుత్వము నెలకు 8 వేల టన్నుల గోధుమలు కేటాయించారు ఇది కావలసిన దానికంటే ఎక్కువగానే ఉంది చౌకధర దుకాణాల ద్వారా వీనిని చౌకధరకు సరఫరా చేస్తున్నారు

సరసమైన స్థాయిలో ఆహారధాన్య ధరలను నిలబెట్టుటకు కొరత ప్రాంతాలకు తగినంత బియ్యం అందుబాటు చేయుటకు గాను 1963లో 2½ లక్షం టన్నుల బియ్యం సేకరించ వలసిందిగా భారత ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది రాష్ట్ర ప్రభుత్వము ఈ సరుకును ఐచ్ఛికముగాను, నిర్బంధముగాను తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు నెల్లూరు, నిజామాబాద్, వరంగల్లు జిల్లాల నుండి సేకరించ దలచింది కేంద్ర ప్రభుత్వము 1959 ధరలనే సేకరణ ధరలుగా నిర్ణయించారు

గోధుమలను ప్రచారము చేయుట ద్వారా ధరలను తగ్గించే ఉద్దేశ్యముతో పాటశాలల్లో మాధ్యాహ్నిక భోజనమునకు వాల్చవంటి గోధుమలు సరఫరా చేయాలని విన్నయించబడినది హరిజన్ హాస్టళ్లలో జొన్నలకు బదులుగా గోధుమలను వాడాలని ప్రోత్సహిస్తున్నారు ఆ విధంగా ఉత్తర్వులు ఇవ్వబడినవి

ఆంధ్రలో 45 వేలమంది కార్మికుల సమ్మె

ప్రభుత్వానికి కార్మికనాయకుని విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 4 ఆంధ్రప్రదేశ్‌లో 45 వేల మంది జూట్, గ్లాసు, బీడీ కార్మికులు సమ్మె చేస్తున్నారు

కార్మికుల కోర్కెలు శీఘ్రముగా పరిష్కారము చేయాలని ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రేమదు యూనియన్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ యస్ సత్యనారాయణరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు

వేతనాలను సంస్కరించ గోరుతూ కంకర్తా జేశంజినీరింగ్ కార్మికులు 7 వేలమంది సమ్మె చేస్తున్నట్లు శ్రీరెడ్డి తెప్పారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సికాబాద్ బీడీ ఫాక్టరీల యజమానులకు కార్మికులకు మధ్య ఏర్పడిన తగాదాను పరిష్కారము నిమిత్తము హైదరాబాద్ ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు పంపారు.

మద్రాసు వార్తలు

నగరంలో కార్మిక నాయకుల నిరాహారదీక్ష

మద్రాస్, మార్చి 4 అఖిలభారత ట్రేడు యూనియన్ కాంగ్రెసు అధ్యర్యాన కార్మిక నాయకులు కమ్యూనిస్టు నాయకులు నగరములో 8 చోట్ల నిరాహారదీక్షలు నిన్నటినుండి ప్రారంభించారు.

హార్బరు, లా కాలేజిదగ్గర, ట్రాన్స్‌పోర్టు హెడ్‌కు ఎదురుగా, అంబత్తూరు, తిరువత్తియూర్, ఐ డి ఆస్పత్రిదగ్గర, ఎ వి యస్ స్టూడియోలు, గిండీలోని పారిశ్రామిక నగర్‌ల దగ్గర ప్రత్యేకముగా పందిరులు వేసుకొని నాయకులు నిరాహారదీక్షకు పూనుకున్నారు

లా కళాశాల బస్సుస్టాండుదగ్గర నిరాహారదీక్ష నిన బ్బందానికి డి యం కె తరఫున మేయరువదనికి అభ్యర్థిగా ఎన్నికైన శ్రీ ఎస్ కృష్ణమూర్తి నాయకత్వము వహించారు ఈ బృందములో హార్బరుఎర్కర్ల సంఘానికి చెందిన శ్రీ శ్రీనివాస్, మద్రాస్, ట్రామ్‌లేబరు యూనియన్ కార్యదర్శి శ్రీ గోవిందస్వామి వున్నారు

ధరలను తగ్గించవలసిన అవసరాన్ని ప్రభుత్వమునకు వచ్చచెప్పుటకుగాను గాంధీయవాదులలో శాంతియుతముగా జరుగుతున్న ఉద్యమం ఇదిఅని శ్రీ కృష్ణమూర్తి చెప్పారు

రేపు సాయంత్రం 6 గంటలకు నిరాహారదీక్ష ముగుస్తుంది నేడు అనేకమంది లా కళాశాల బస్సుస్టాండువద్ద నిరాహారదీక్షలో వున్న శ్రీ కృష్ణమూర్తిని, ఇతరులను మాలవేసి పుష్పమాలలు సమర్పించారు

రాజ్యసభకు ఎన్నికలు: మార్చి 26 న పోలింగ్

మద్రాస్, మార్చి 4 శాసనసభా నియోజకవర్గమునుండి రాజ్యసభకు ఆరుగురు సభ్యులను ఎన్నుకొనుటకు ఎన్నిక ఈ నెలాఖరులోగా పూర్తి అవుతుంది ఎన్నికకు ఎర్పరుయించిన కార్యక్రమం సమసరించి నామినేషనులకు మార్చి 11 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలు, పరిశీలనకు మార్చి 12, ఉపసంహారణకు మార్చి 16 గడువుగా నిర్ణయించారు ఆవసరమైతే పోలింగ్ మార్చి 26 న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటలవరకు జరుగుతుంది. శ్రీయుతులు కె సంతానము ఎస్ అలివాలిలింగం చెట్టియార్, జి రాజగోపాలన్, ఎస్ పి కరియలార్, యస్ యం లింగం, ఆర్ గోపాలకృష్ణన్ పదవీకాలము ముగియనున్నందున ఈ ఎన్నిక అవసరం ఏర్పడింది

శాసన సభలో 21 ఖాళీలను భర్తీ చేయుటకు కూడా ఎన్నిక కార్యక్రమం నిర్ణయించారు శాసనసభనుండి 7 గురిని స్థానికాధికారుల నియోజకవర్గమునుండి 7 గురిని, పట్టభద్రుల (మద్రాస్‌జిల్లా) నియోజకవర్గమునుండి ఇద్దరిని, ఉపాధ్యాయ నియోజకవర్గములనుండి ఇద్దరిని ఎన్నుకోవలసివుంది ముగ్గురిని గవర్నరు నియమిస్తారు

శాసనసభా నియోజకవర్గమునుండి ఎన్నికకు ఈ క్రింది కార్యక్రమం నిర్ణయించారు నామినేషనులు మార్చి 11, పరిశీలన మార్చి 13, ఉపసంహరణకు మార్చి 16 పోలింగ్ మార్చి 28 (ఉ 10 నుండి మధ్యాహ్నం 3 వరకు)

ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి

మద్రాస్, మార్చి 4 ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ (బేసిక్ పాఠశాలలో నవో) ఉండవలసిన ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తిని ప్రభుత్వము ని

సహేతుకమైన కోర్కెలకు సదా సానుభూతి వుంటుంది

సచివాలయ సిబ్బందికి ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, మార్చి 4. పరిపాలనలో జాప్యాలను అరికట్టడానికి ప్రజా వ్యవహారాల సత్వర పరిష్కారానికి ఇతోధికంగా, హృదయపూర్వకంగా మీ శక్తియుక్తులన్నింటినీ వినియోగించి సహకారాన్ని ఇస్తారని నేను ఎంతో ఆశిస్తున్నాను నా ఆశను మీరు సఫలము చేయగలరనే విశ్వాసము నాకున్నది, అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నిన్న సాయంత్రము సచివాలయ సంఘంవారు తాము ముఖ్యమంత్రి అయిన సందర్భంలో ఇచ్చిన సత్కారానికి సమాధానముగా చెప్పారు

ముఖ్యమంత్రి ఇంకా ఇట్లా అన్నారు "మీరు ఇచ్చిన హృదయపూర్వక స్వాగతానికి మీరు వాగ్దానము చేసిన సహకారానికి మీకెంతో కృతజ్ఞుడను ఆంధ్ర రాష్ట్రము ఏర్పడినప్పటి నుండి తరువాత ఆంధ్రప్రదేశ్ ఆయ్యాక గూడా ప్రభుత్వ సిబ్బంది ఇస్తున్నటువంటి సహకారము, బలము ప్రశంసనీయము ప్రభుత్వ కార్యాలయాలు సచివాలయం ఒక శిఖరాగ్రమై మన్న సంస్థ వంటిది ప్రభుత్వము క్రమమైన విధానము నిర్ణయించుటలోను, కాని అమలు జరుపుటలోను మీ సహకారం పూర్ణముగా ఉండదు సహేతుకమైనటువంటి మీ కోర్కెలకు మా సానుభూతి సదా ఉండగలదు ఆరు ఏండ్లకు పైగా నేను ఆర్థిక మంత్రిగా ఉన్నాను వ్యయకర్తన సంఘం అధ్యక్షునిగా, జీతాలను పెంచే సంఘానికి అధ్యక్షునిగా అనేక స్థితులలో మీ కష్టసుఖాలు తెలుసుకున్న వాకు సహేతుకమైనటువంటి మీ కోర్కెలపట్ల సానుభూతి సదా ఉండగలదు. మీ సమస్యలన్నీ క్రూరంకముగా అవగాహన చేసుకున్నాను ముఖ్యమంత్రి యొక్క సహకారము ఉంటే గానివారుగాని ఏమీ చేయలేదన్న సంగతి మీకు తెలిసినదే

'ఇంతకు మీరు ప్రజలకు సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగులు మీరు మీ కర్తవ్యము పరిగా నిర్వహించినట్లయితే గ్రామాల్లోను ఇతరత్రా ఉన్న ప్రజల పరిస్థితి శీఘ్రముగా బాగుపడుతుంది ఈ మహత్తర కర్తవ్య నిర్వహణలో మీరు విధ్యుక్త కర్తవ్యాన్ని నిర్వహించి పేరు ప్రతిష్ఠలు తీసుకొని రాగలరని విశ్వసిస్తున్నాను అంటే ఒక మాట విజ్ఞప్తులు ఉంటూనే ఉంటాయి యుక్తమైన నవ యంలోకి వాటి పరిశీలన జరుగ గలదు - ది ప్రభుత్వోద్యోగ సిబ్బంది అనేది మాకు పంపుచెప్పబడిన ఒక పవిత్ర సంస్థ హరధ్యానాలు జాతి మత కు పై మీ మంచి చెడ్డలను నిర్ణయించడంలో ఎట్టి పక్షపాతము చూపించము అని నర్వతమనా నేను హామీఇస్తున్నాను ప్రతిభను అనుసరించి, సామర్థ్యమును అనుసరించి, అనుభవమునుబట్టి మీకు అభ్యున్నతి ఉండగలగ సంపూర్ణ సహకారాన్ని నేను మరీమరీ ఇస్తున్నాను

'పరిపాలన సంస్కరణల సిఫారుసులు కొన్ని అమలు చేశాము మరి కొన్ని అమలు చేయవలసి ఉన్నాయి సచివాలయంలోను, క్రింది కార్యాలయాల్లోను సామర్థ్యంగా పరిపాలన జరుగడానికి అవసరమైన చర్యలు అన్నీ గట్టిగా తీసుకోగలము మేము విధానాలను నిర్ణయిస్తే మీరు సక్రమముగా వాటిని అమలు చేయాలి శ్రీ సంజీవ రెడ్డిగారి త్యాగాన్ని మీరు ప్రశంసించినందువలన లాభపడిన వాడిని నేనే కావచ్చు (నవ్వు) అనేక మందికి ఆశ్చర్యం, కొందరికి నిస్పృహ కలిగేట్టు ఆయన ఈ పని చేశారు అట్టి పని శ్రీ సంజీవరెడ్డిగారి వంటి మహనీయత్వము కలవాడే చేయగలడు నేను ఇప్పుడు పదవిలో ఉన్నానని అనడములేదు ముఖ్యమంత్రి అవడము అంత సులభమైన పనిగాదు ముఖ్యమంత్రి అవడానికి ఎంతో కృషి చేయవచ్చు ఉపన్యాసాలు చేయవచ్చు ఆ పదవి కోసము ఎన్నో తంటాలు పడవచ్చు కాని ఆ పదవి ప్రాప్తి కూడా ఒక అదృష్టమే మన ప్రజాహిత జీవనములో ఒక ఉన్నత ప్రమాణాన్ని ఆయన పెట్టదలచారు దీనిని గూర్చి భవిష్యత్ చరిత్రకారులే వ్రాయవలసి ఉంటుంది ఎవరో కొందరు విమర్శ చేసినంత మాత్రాన, ఆకాశ రామన్న ఉత్తరాలు వ్రాసినంత మాత్రాన మనము మన—చిత్తస్వాస్థ్యమును గాని, ధృతిని గాని ఎందుకు తప్పిపోవలెనో నాకు అర్థము గాదు ఎవరు ఎంత ఉద్రేకము కలిగించే ఉత్తరము వ్రాసినా నేను ప్రశాంతతను కోల్పోను చిత్తస్వాస్థ్యము తప్పను కంత కెందను నేను చేసిన పని సక్రమమని భగవంతుని ముఖము చూసి చేశానని నాకు ధైర్యము ఉన్నదు ఇట్టి ఆకాశరామన్న ఉత్తరాలకు భయపడవలసిన, పనిలేదు. అట్లా అని ప్రజాభిప్రాయమును నేను తృణీకరించే వాడిని అని కాదు ప్రజాభిప్రాయమును నేను తప్పక మన్నిస్తాను ఆత్మీయత ఒకటి గాదు ఆరుగాదు, ఆరు వందల ఉత్తరాలు అయినా నన్ను ఏమీ చేయలేవు ఉద్యోగ విరమణ వయస్సును పెంచే విషయంలో మా మంత్రి వర్గము ఏమి చేయాలో కూలంకషముగా చర్చించే యుక్తమైన నిర్ణయాన్ని చేయగలదు మరి దేశములో ఉపాధ్యాయుల సంఖ్య తక్కువ ఉన్నది మరి వారి సేవ కాలకావలసిందేగదా న్యాయమైన కోర్కెలన్నీ అవశ్యము మేము పరిశీలించగలము మీకు ఇచ్చిన జీతములకు ముందే అంతకు మించి ఆ వస్తువుల ధరలు పెరిగి ఉంటాయని మాకు తెలుసు అందువల్ల ధరలు అదుపులో ఉంచడానికి కొన్నిమార్గాలు అనుసరించవలసి ఉంది సహకారసంస్థలద్వారాకొంతఇదిఅదుపులోకి రావచ్చు అవిధిని నిర్మూలించడానికి, పరిపాలనలో సామర్థ్యమును పెంచడానికి మీరు మా హృదయ పూర్వక సహకారాన్ని ఇస్తారని నేను ఆశిస్తున్నాను

ఎలుక, పిల్లి, గుడ్లగూబ కథ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం పి పాయి సిబ్బంది పక్షాన కొత్త మంత్రివర్గానికి సహకారాన్ని వాగ్దానము చేస్తూ విధాన నిర్ణేతలు అనే వారిపై ఒక విసురు విసిరారు ఆయన ఈ సందర్భములో ఒక కథ చెప్పారు!

"అనగా అనగా ఒక ఎలుక, ఒక పిల్లి, ఒక గుడ్లగూబ ఉండేవి రోజూ పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణసంకటముగా ఉండేది ఎలుకపిల్లబాధ పడలేక గుడ్లగూబ దగ్గరకు వెళ్లింది నేను పిల్లి బాధనుపడలేకుండా ఉన్నాను నాకు ఏమైనా తరుణోపాయం చెప్పమని అడిగింది దాని కేముంది గనుక నువ్వు కూడా పిల్లివి అయిపో, పీ బాధ తీరిపోతుంది అని అన్నది భేషుగా ఉందనుకొని ఎలుక రెండు అడుగులు వేసింది ఇంతలో దానికి శంకట్టుకున్నది నేను పిల్లి అవడము ఎల్లాగు అని పరేషాన్ మళ్లీ వెనుకకు వచ్చింది నువ్వు చెప్పింది బాగానే ఉంది, కాని నేను పిల్లిని అవడము ఎల్లాగో చెప్పవుగదు అన్నది ఎలుక నేను చెప్పవలసింది ఏమీ చెప్పాను విధాన్ని నిర్ణయించాను (నవ్వు) దానిని అమలు చేసుకునే పూచీ నీదే నన్నది గుడ్లగూబ"

గత రెండేండ్లుగా తమకు పై నుంచి ఎట్టి చిక్కులు లేవని ధైర్యముగా చెబుతున్నామని ప్రధాన కార్యదర్శి అన్నారు

సంఘం అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ స్వాగతము ఇచ్చారు. శ్రీ కృష్ణయ్య, అభినందనలు చెప్పారు.

ఆంధ్ర బిల్లు

న్యూఢిల్లీ, మార్చి 4 ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) భూమిశిస్తు (సవరణ) బిల్లు, 1963 నకు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల బిల్లు 1963 నకు రాష్ట్రపతి ఆమోదం లభించింది

శాసనపరిషత్తులో చర్చ:

గుంటూరులో సిగరెట్ ఫ్యాక్టరీ: రమాకాంతరావు అభ్యర్థన

సిబ్బందికి అదనపుకరువుభత్యం ఖర్చును కేంద్రంకూడా భరించాలి: సభ్యుల సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 4: వేలాది పొగాకు ఉత్పత్తిదారులకు ప్రయోజనం కలిగించి, వారి వంతుకు న్యాయమైన ధరను లభింపజేయాలంటే గుంటూరులో ఒక సిగరెట్ ఫ్యాక్టరీ నెలకొల్పాలని శ్రీ దామెర్ల రమాకాంతరావు (కాం) నేడు శాసనపరిషత్తులో సూచించారు

బడ్జెట్‌పై రెండవరోజు చర్చలో మాట్లాడుతూ శ్రీ రమాకాంతరావు ఇలా అన్నారు

"పొగాకు రైతులు ప్రస్తుతం ఐ ఎల్ టి డి రయా దాక్షిణ్యాలపై ఆధారపడి వున్నారు తమ వంతుకు న్యాయమయిన ధరను రాబట్టలేకపోతున్నారు ప్రభుత్వ వాణిజ్య సంస్థ స్వయంగా పొగాకు వంటను కొనుగోలు చేసే ఎగుమతి చేయాలి ప్రస్తుతం ఐ ఎల్ టి డి ద్వారా కొనుగోలు చేస్తున్నారు"

"చేనేత పరిశ్రమకు అవసరమయిన నూలు పై ఎక్సయిజు సుంకం నూటికి మారుపాళ్ళు పెచ్చించడం అన్యాయం. ఇది పరిశ్రమకు నష్టదాయకం కేంద్రాన్ని సంప్రతించి ఇది రద్దయ్యేట్లు మా డాలని కోరుతున్నాను రంగులు రసాయనాల, ధరలుకూడా తగ్గాలి తృతీయ ప్రణాళికకు మొదట్లో కేటాయించిన రు 5 కోట్లు చిల్లర అలాగేవుంచి పూర్తిగా వినియోగించాలి సహకార నూలు మిల్లుల స్థాపన హర్షించదగినది ఆంధ్ర నుంచి అమెరికన్ షర్టింగు ఎగుమతి ఇంకా ఎక్కువగా జరిగే అవకాశాలు పరిశీలించే నిమిత్తం ఒక ప్రతినిధివర్గాన్ని అమెరికాకు పంపాలి ఏటా రు 2 కోట్లు విలువకు జరిగే ఎగుమతి ఈ ఏడాది ఆకస్మికముగా తగ్గిపోయింది"

అంతకుముందు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య (వనంగాన్తూ) ప్రతిపక్షాలు పాగిస్తున్న సత్యాగ్రహాన్ని నిరసించారు కమ్యూనిస్టు పార్టీలో వున్న తీవ్రమయిన విభేదాలను కప్పిపుచ్చుకోవడానికి ఇది తలపెట్టబడిందన్నారు గాంధీజీ, వినోబా భావే, వంటివారు మాత్రమే సత్యాగ్రహం గురించి మాట్లాడే హక్కు కలిగి వున్నారని (వస్తుత పరిస్థితులలో సత్యాగ్రహాలు—సమ్మెలు ప్రజలకు హానికరమని చెప్పారు రైతులకు ఇతోధిక ప్రయోజనాల సాధనకు బహుకృషికి కలిసిరావలసిందిగా ప్రతిపక్షాలను కోరారు మాజీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిలను అభినందించారు పదేళ్ళ కొద్దిసంవత్సరాలలోను రాష్ట్రం బాగా అభివృద్ధిని సాధించగలదన్న ఆశను వ్యక్తం చేశారు

శ్రీమతి భారతీదేవి తంగా (స్వ పా) (వణాలికా ఖర్చులో దుబారాను విమర్శించారు చిన్న పిట్టవర్క నిర్మాణం అవసరమైతే తెలిపారు వ్యాపారస్తులు పరికరాలు, క్రిమి సంహారక మందులు, రైతులకు ముందుగానే అప్పులని కోరారు సుప్రీంకోర్టు తీర్పుపై శ్రీ సంజీవరెడ్డి ప్రకటనపట్ల అభ్యంతరం తెలిపారు న్యాయస్థానాల అధికారులను మన్నించాలని అన్నారు వాగార్థు వసాగరు ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా చూడవలసిందిగా కేంద్రాన్ని పత్రిపాదించాలని సూచించారు

బడ్జెట్ ప్రతిపాదనలను, ముఖ్యంగా సాంఘిక సంక్షేమ చర్యలను శ్రీ ఆరిఫ్‌ఖాన్ (కాం) సమర్థించారు సత్యాగ్రహం పట్ల యథార్థ దృక్పథం ప్రదర్శించాలని శ్రీ వీలం రామచంద్రయ్య (కమ్యూ) కోరారు అపార ధాన్యాల వాణిజ్యం ప్రభుత్వమే నిర్వహించాలన్నారు శ్రీ డి ఎస్, బ్రహ్మణ్యం ప్రసంగిస్తూ వ్యవసాయంపై విపరీతమయిన శ్రద్ధ సక్తులు కనబరుచు వ్యందుకు విదారంవెల్లడి చేస్తూ నిజమయిన అభివృద్ధికి పారిశ్రామికీకరణ అత్యవసరమన్నారు రాష్ట్రప్రభుత్వం కంటె కేంద్రప్రభుత్వమే జీవన వ్యయం పెరుగుదలకు ఎక్కువగా కారణమని, కనుక సిబ్బందికి అదనపుకరువుభత్యం మంజూరు నిమిత్తం కేంద్రంకూడా ఖర్చుభరించాలని కోరారు ద్వారకా తిరుమలవద్ద యాత్రికులకు తగు సౌకర్యాలు కలిగించాలని సూచించారు శ్రీ గడి యూరం శేషశాస్త్రిమాట్లాడుతూ లలితకళలకు, సాహిత్యానికి, ఇంకా ఎక్కువ ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు తిరుపతికి మంచినీటి సరఫరాకలిగించే కల్యాణి ప్రాజెక్టునిర్మించాలని శ్రీ అదికేశవులునాయుడు (కాం) సూచించారు ప్రతితాలూకాకు ఒక భూసారా పరీక్షా ధనాగారం ఏర్పాటుచేయాలని చెప్పారు ఖాదీ గ్రామపరిశ్రమల మండలి తాలూకు ఖర్చులు విపరాలు సరిగా తెలపబడడం లేదని సంఘ సంక్షేమం పేరుతోచేసే ఖర్చులోనాలదుబారా, లోపాలు, కానవస్తున్నవని శ్రీ టి ఎన్ రామారావు విమర్శించారు మద్యనిషేధం రద్దు కావాలన్నారు

ప్రాథమికవిద్య బాగుపరచాలని, పాఠశాల భవనాల నిర్మాణానికి ఎక్కువ గ్రాంటు ఇవ్వాలని శ్రీ ఎం సుబ్బారెడ్డి కోరారు శ్రీ ఎ గురవారెడ్డి (కమ్యూ) సత్యాగ్రహం పాగించే హక్కు ప్రజల కున్నదన్నారు

సమావేశం రేపటికి వాయిదావేసింది

విద్యార్థి సైనికులకు పరీక్షలు

మినహాయింపు నదుపాయాలు ఇవ్వరు

న్యూఢిల్లీ, మార్చి 3 విద్యార్థి సైనిక దళంలో చేరే విద్యార్థులకు, వారి పరీక్షల విషయంలో ఎట్టి మినహాయింపు నదుపాయం ఇవ్వదలిచేది రక్షణశాఖ ఒక పత్రికా ప్రకటనలో స్పష్టం చేసింది

"కొన్ని విశ్వవిద్యాలయాలలో విద్యార్థి సైనికదళంలో చేరిన విద్యార్థులకు పరీక్షలలో ఏవో కొన్ని మినహాయింపు నదుపాయాలు కల్పించబడుతున్నట్లుగా ఇటీవల కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు, సంపాదకీయాలు సూచించాయి ఇది కేవలం పొరపాటు అభిప్రాయం" అని ఆ ప్రకటన వివరించింది

వచ్చే సీజనుకు చెరుకు కనీసధర పెంపకం

పార్లమెంటులో ఆహారశాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4: 1964-65 సీజనుకుగాను చెరుకునిర్ణయించిన ప్రాతిపదిక కనీసధరను కేంద్ర ఆహారమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

ఆయనచేసిన ప్రకటనప్రకారం వచ్చేసీజన్‌లో 94 శాతం దిగుబడిగల చెరుకుకు ఫ్యాక్టరీ గేటువద్ద క్వింటాలుకు రు 4.96 చొప్పున చెల్లించవలసి ఉంటుంది

ప్రస్తుత ధరస్థాయి క్వింటాలుకు రు 4.69 నుంచి రు 4.85 వరకూ ఉంటోంది

దిగుబడి నిర్ణీతపరిమాణంకంటే ఎక్కువగాఉన్న సందర్భాలలో, ప్రతి 1% అదనపు దిగుబడికి నాలుగుపయాసైసలు చొప్పున ఇది వరకు మల్లేనే చెల్లించాలని శ్రీ స్వరణ్ సింగ్ వివరించారు

ఈ ఏటి దిగుబడుల పరిస్థితి తెలియవస్తాక, ఈ ప్రాతిపదికపై ప్రతి ఫ్యాక్టరీ చెల్లించదగు కనీసధరను నిర్ణయిస్తామ్, అవసరమైన ప్రకటన వెలువడగలదని ఆయన చెప్పారు

రాజ్యసభలో ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఎ ఎం థామస్ ఒక ప్రశ్నకుసమాధానం చెబుతూ కొత్తధర మటుగుకు సుమారు రు 1.85 చొప్పున ఉంటుందని తెల్పారు. ఈ కనీసధర దేశమంతటికీ వర్తిస్తుందా

9 శాతం దిగుబడిగల చెరుకుకు దేశవ్యాప్తంగా క్వింటాలు అమలులోఉన్న కనీసధర రు 1.75 అని ఆయన శ్రీ ఎ బి వాజ్‌పేయీ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ ధర ఈ ఏడు (1963-64) కూడా ఇట్లాగే ఉంటుందన్నారు

కొత్తధర 1964 నవంబరు 1 వ తేదీ నుంచి అమలులోకివచ్చి, 1965 అక్టోబరు 31 వ తేదీవరకూ ఉండగలదని శ్రీ తామస్, శ్రీ అల్వా ఆరోరాకు తెలియజేశారు

బర్మాలో 600 మంది నాగాల ప్రవేశం

రంగూన్, మార్చి 4 —600 మంది సాయుధులైన నాగాలు ఫిబ్రవరి 26 వ తేదీ చిన్ కొండల ప్రాంతంలో ఇండియాలోకి దొంగచాటుగా చొరబడ్డారని ఇవాళ ప్రభుత్వ పత్రిక "వర్కర్స్ పీపుల్స్ డెయిలీ" ప్రచురించిన వార్త వల్ల తెలిసింది

ఈ నాగాలు మొదట నరంగుప్పీ ప్రాంతంలోని—మటు పి పన్ డివిజన్‌లోని—గ్రామాలలో ప్రవేశించారని, ఆ తరువాత హాకా పన్ 'డివిజన్' లోకి వెళ్లారని ఈ వార్తాపత్రిక తెలిపింది

చిన్న మొత్తాల పొదుపులు పెద్ద పెట్టుబడిగా పెరుగుటకు

బ్యాంక్ ఆఫ్ బరోడాలో పెట్టండి

సేవింగ్స్ అక్కౌంటులమీద 3% వడ్డీ (నూటికి రు. 3 లు)

ఫిక్సెడ్ డిపాజిట్‌లమీద కాలపరిమితినిబట్టి 5% వడ్డీ (నూటికి రు. 5 లు)

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్‌లో సేవింగ్స్ అక్కౌంట్ ప్రారంభించి మీకు అత్యవసరమైన వస్తువులకు సొమ్ము అదా చేసుకొనే అవకాశం పొందండి. ఒకే ఒక్క రూపాయితో మొదలు. దీంతో బాటే మా సేవింగ్స్ అక్కౌంట్ కల్గించే ఇతర సౌకర్యాలన్నీ పొందగలరు. మీకు 3% వడ్డీ...సంవత్సరంలో 104 సార్లయినా డబ్బు తీసుకోవచ్చు. అల్లా తీసుకొనే డబ్బుకు పరిమితి లేదు...ముందు సూచన అవసరం లేదు! ఈ సౌకర్యాలన్నీ 14 సంవత్సరాల పాలసీపై పైబడిన వారందరూ పొందగలరు!

బరోడా బ్యాంక్ ఫిక్సెడ్ డెపాజిట్ మొత్తంమీద మీకు నిరంతర ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు ఇది! మొదలు 5 సంవత్సరాల కాలపరిమితికే అనుమతింపబడును పాలిసీ వడ్డీ రెండు దఫాలు చెల్లించబడును. జూన్ 30 మరియు డిసెంబరు 31 తేదీలలో 5 సంవత్సరాలకు, దానికి పైబడిన ఫిక్సెడ్ డెపాజిట్‌ల మీద వడ్డీ అధికము పాలిసీ మాటికి రూ 5 లు

సొమ్ము బదలాయింపులు ఉచితము

ఇండియాలో బరోడా బ్యాంక్ నుంచి మీ అక్కౌంట్ సొమ్ము ఎక్కడికైనగాని ఎవరికైనా బదలాయించి పంపుచుంటే ఏ అవసరమైనా ఉచితంగా చేయబడును ఒక్కసారి పెద్ద బ్రాంచీలో 10,000 రూ., చిన్న బ్రాంచీలో రూ 2,000 రూ వరకు అదనపు బదలాయింపు.

మా బ్రాంచీలు ఉన్నచోట్ల చెక్కులు రిమిటెంటు వారంటు హుండీలు తదితరములు మా బ్యాంకారులకు ఉచితముగా వసూలు చేయబడును

వార్తా వివరాలకు మీ దగ్గరి బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్ వారి బ్రాంచీలో అడగండి

మేము అందించే అన్ని సౌకర్యములను గురించిన 'మీ సేవే మా లక్ష్యం' అన్న తెలిక పుస్తకము కావాలని వ్రాయండి

బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్

(స్థాపితము: 1908) హెడ్ ఆఫీస్ బరోడా

బ్రాంచీలు ఇండియాలో 200 పైన బ్రాంచీలుగాక తూర్పు పాకిస్తాన్, లండన్, తూర్పు ఆఫ్రికా, మారిషస్ మరియు ఏడెన్ దీవులలో గలవు.

కాంగ్రెసు మహాసభ ఏర్పాట్లకు ఖర్చు

భువనేశ్వర్, మార్చి 4 అఖిల భారత కాంగ్రెసు 68వ మహాసభకు ఏర్పాట్లు చేయడానికి, వసతులు కల్పించడానికిగాను రాష్ట్ర పర్యాటకశాఖ ఈ 6,10,154లు ఖర్చు చేసినట్లు అంచనా వేయబడినదనీ, మొత్తం ఖర్చులో రు 3 లక్షలకు పైగా కాంగ్రెసు మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షుడు చెల్లించవలసి ఉన్నదనీ శ్రీ కనది కాంగ్రెసు మహాసభ జరిగిన స్థలాభివృద్ధికి సంబంధించినది గనుక ప్రభుత్వ శాఖకు ఖర్చు వ్రాయబడుతుందనీ ఒరిస్సా పర్యాటకశాఖ మంత్రి శ్రీ హరిహర్‌సింగ్ మర్చరాజ్ మొన్న శాసనసభలో చెప్పారు

సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, కాంగ్రెసు మహాసభ్యులకి వీటి సరఫరా, పారిశుధ్యపరిచర్యలు ప్రత్యేకంగా చేసినందుకు రు 1,47,310లు ఖర్చయినదనీ, ఖర్చు మొత్తానికి బిల్లును ఆహ్వాన సంఘాధ్యక్షునికి సమర్పించడమైనదనీ, కాని ఇంతవరకు ఏమీ చెల్లించ బడలేదని మంత్రి శ్రీ హరిహర్‌సింగ్ అన్నారు కాంగ్రెసు మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనతో పాల్గొన్నందున రాష్ట్ర పర్యాటక శాఖకు రు 55,400లు ఖర్చయినదని కూడా ఆయన చెప్పారు

కలకత్తా— మద్రాసు జాతీయ రహదారిలో మవర్ణరేఖ నదిపై వంతెన నిర్మాణాన్ని, కేంద్ర ప్రభుత్వము సహాయమిస్తేనే రాష్ట్ర ప్రభుత్వము చేపట్టగలదని ఆయన చెప్పారు

కోలారులో కొత్త టంకసాల

న్యూఢిల్లీ, మార్చి 4. కోలారు బంగారు గనుల ప్రాంతంలో కొత్త టంకసాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వంనంకల్పించిందని ఆర్థిక శాఖలో సహాయ మంత్రి బి. ఆర్ భగత్ ఇవాళ రాజ్యసభలో శ్రీ ఎస్ శ్రీరామారెడ్డి ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ప్రాజెక్టు నివేదిక అందిన తరువాత తుది నిర్ణయం జరుగుతుందన్నారు

హిందీలో కేంద్రసర్వీస్ కమిషన్ పరీక్షలు

హిందీయేతర ప్రాంతాలవారితో సంప్రతించే నిర్ణయిస్తారని నందా

న్యూఢిల్లీ మార్చి 4 యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలు హిందీలో జరిపే విషయం నిర్ణయించటానికి ముందు హిందీయేతర రాష్ట్రాల ముఖ్య మంత్రుల అభిప్రాయం తెలుసుకోవటమవుతుందని దేశీయ వ్యవహారాల మంత్రి గుల్జారీలాల్ నందా నేడు లోక్ సభలో చెప్పారు

శ్రీ పి వెంకటసుబ్బయ్య మరి పలువురు అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరంగా ఆయన ఈ మాట అన్నారు అంతకు ముందు సహాయమంత్రి పాటర్నాయిక్ అవారియర్‌కు వ్రాతపూర్వకంగా ఈ విషయం ఇంకా ఆలోచనలోనే వున్నదని, సర్వీస్ కమీషన్‌తో సంప్రతింపులు జరుగుతున్నాయని అన్నారు

హిందీయేతర రాష్ట్రాలలో ప్రజాభిమతం కూడా తెలుసుకొంటారని ఆరాష్ట్రాల ముఖ్య మంత్రులను సమావేశ పర్చుతారా అని శ్రీ వెంకటసుబ్బయ్య అడిగారు ఆ విషయం ఆలోచనలో ఉందని శ్రీ నందా అన్నారు

మరి కొన్ని ప్రశ్నలకు జవాబుగా శ్రీ నందా ఇట్లా అన్నారు కొంత కాలంక్రితం నేను ఈ విషయంలో అనక్తికల సభ్యులతో చర్చించి ఉన్నాను ఇప్పుడు వారిలోవారు చర్చలు సాగిస్తున్నారు త్వరలోనే నేను మళ్ళీ వారితో సంప్రతిస్తాను

యూనియన్ పబ్లిక్ సర్వీస్ పరీక్షలు ప్రాంతీయ భాషలలో జరిపే విషయంకూడా ఆలోచించబడింది కాని సాధ్యంకాదని తేలింది

ది గ్వాలియర్ రేయాన్ సిల్క్ మాన్యుఫాక్చరింగ్ (వీవింగ్) కం॥ లి॥

(ప్రసిద్ధమైన నూలు వారు)

బిర్లాగ్రామ్—నాగ్‌డా (పశ్చిమరైల్వే), (ఎం. పి.)

తయారు చేయు నూలు రకములు

"గ్రేసిమ్ బ్రాండ్" విస్కోస్ ప్రధానమైన నూలు

12, 15, 2, 3 నెంబర్లు నుండి 55 నెంబరు వరకు: నూలు పొడుపు 1½" నుండి 6" వరకు సరిపోతూ చేతుగలరు.

తెల్లగా తలువ చేసినవి, తలువ చేయని ముతకవి, క్రింప్డ్ స్టేపుల్ ఫైబర్

12 నుండి 3 నెంబరు వరకు పుల్‌డైడ్ (కలర్) స్టేపుల్ ఫైబర్

మీ అవసరములకు మా ఏజెంట్లను సంప్రతించండి

దక్షిణ ఇండియా అమ్మకపు ఏజెంట్లు

(మద్రాసు, మైసూరు, ఆంధ్రా, పాండిచ్చేరి, కేరళ రాష్ట్రములతో సహా)

పురుషోత్తమ్ రామ్‌జీ & కంపెనీ

85-ఎ, తూర్పు వేలి వీధి, మధురై - 1 తంతి 'LOYALTY' ఫోన్ 2580

11/49, తూర్పు వంబంధం రోడ్, కోయంబత్తూరు-2 తంతి 'HONESTY' ఫోన్ 3468

O.S.R

నేనే టాక్సీవాలా!

అవునండి నిజమేనండి: ఈ టాక్సీ నాది!

ఇరవై యేళ్ళయింది నేను డ్రైవింగు మొదలెట్టి అప్పుడే జీవిత బీమా ఏజెంటువచ్చి మొత్తుకున్నాడు దెయ్యంలా వదులుకుంటే వదలిపెట్టలేదు. అదా చేయడానికి జీవిత బీమా మంచి మార్గమని నాకు నమ్మకం లేదు అయినా వాడి గోల తీర్చడానికి పట్టా తీసుకున్నాను

ఈనాడు తెల్సుకున్నాను. నిజంగా ఆనాడు అతడు జీవితానికొక మార్గం చూపెట్టాడు అదే జీవితంలో పెద్ద మార్పును తెచ్చింది ఇతర విధాలకూడా పొదుపు చేద్దామనుకున్నాను అ అతడు అలాగే వుండిపోయాడు. 20 ఏళ్ళ క్రితం తీసుకున్న పట్టా మాత్రం పరిణతి చెందింది దానిపై వచ్చిన డబ్బే యీ కారు కొనడానికి సహాయపడింది. గర్వించతగ్గ వాస్తవితం అదే!

నాకూ వృత్తి వుంది వార్ధక్యదశలో జీవిత బీమా తప్పనిసరి నెలసరి ఖర్చులో తిండి బట్ట వీత అత్యవసరాలే కాని యీనాడు జీవిత బీమా అతి ప్రధానమైనది—మొట్టమొదటిది.

మిగిలే డబ్బంతా జీవిత బీమా ప్రీమియాలకే ఖర్చు పెట్టాను మీరు మాత్రం అలా చేయకుండు చేయకూడదు!

జీవిత భీమాకు ప్రతిగా మరొకటి లేదు.



గంటల పంచాంగం

శ్రీ శోభకృతు సం॥ ఫాల్గుణ బహుళ అష్టమి

1964 సం॥ మార్చి 6 శుక్రవారం శు॥ అష్టమి శ 4-47, జ్యేష్ఠ పూ॥ తి॥ వర్జ్యం వ 9-55ల11-43కు బ॥ నవమి మార్చి 7 శనివారం శు॥ నవమి రా పూ॥ తి, జ్యేష్ఠ ఉ 6-40, వర్జ్యం వ 3-37 ల 5-24 కు

ఆంధ్రపత్రిక

ఉరులేయని యొనరించిన
నరనరల యుత్సాహము తన మనంబునకును దా
నొరులకు నవి పేయకునికి
కలయుణము పరమధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ శోభకృతు సం॥ ఫాల్గుణ బహుళ
అష్టమి
శుక్రవారం

పాక్ దుస్తంత్రం

తూర్పుపాకిస్తాన్‌నుంచి అల్పసంఖ్యాకుల వలస ఇంకా నిరంతర ప్రవాహంలా సాగుతున్నదంటే, అక్కడ అల్పసంఖ్యాకులనేవాళ్ళు లేకుండా పూర్తిగా తుడిచిపెట్టేందుకు పాకిస్తాన్ లక్ష్యంగా పెట్టుకున్నదని, ముందే వేసుకున్న పథకం ప్రకారం ఆ లక్ష్యాన్ని సాధిస్తున్నదని స్పష్టమౌతోంది

దేశ విభజనానాటినుండి కడచిన 16 5ళ్లలో 45 లక్షలమంది హిందువులు తూర్పుపాకిస్తాన్‌నుంచి భారతదేశానికి వలస వచ్చారు. ఇంకా అక్కడ ఏదో విధంగా జీవిస్తున్న హిందూ జనాన్ని తరిమివేయడానికి, కాశ్మీర్‌లో ప్రవక్త పవిత్రకేశాపహరణ ఉదంతాన్ని సాకుగా తీసుకుని పాకిస్తాన్ ప్రభుత్వం తూర్పుపాకిస్తాన్‌లో పెద్ద పెట్టున మతకల్లోలాలను రెచ్చగొట్టింది, మతవిద్వేషాగ్ని చల్లారేట్లుగా కనిపించిన ఉభయదేశాల అధినేతలు తమ ప్రజలకు విజ్ఞప్తి చేయాలని రాష్ట్రపతి రాధాకృష్ణ ప్రతిపాదనను కూడా తిరస్కరించింది. ఫలితంగా తూర్పుపాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకులు పూర్తిగా అరక్షితులైపోయారు, దీనికితోడు కొంపా గోడి, ఆస్తిపాస్తులు సర్వస్వం ముస్లింలు కాజేయడంతో, భయంతోనైనా బ్రతికే ఆస్కారంలేకుండా పోయింది. కాగా వేలాది భారతదేశానికి వలస వస్తున్నారంటే గత్యంతరమేమీ లేకనే. ఇదంతా కావాలని పాకిస్తాన్ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం చేస్తున్న పనిగాక మరేమవుతుంది?

అయితే ఈ పథకంలో ఒక్క హిందువులనేగాక, క్రైస్తవులు తదితరులనుకూడా చేర్చి కలిపికట్టుగా తరిమివేయాలని పాకిస్తాన్ పూనుకున్నది. ఇప్పటివరకూ అస్సాంకు వలస వచ్చిన 75-80వేల మందిలోనూ 35వేలమంది క్రైస్తవులు. గారో కొండల ప్రాంతంలోకి ఇంకా రోజుకు 150 క్రైస్తవ కుటుంబాలు వలస వస్తున్నట్లు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా చెప్పారు. దీనినిబట్టి ఒక్క హిందువులేగాక, ఏ మతానికి చెందినా అల్పసంఖ్యాకులను పూర్తిగా తుడిచివేయాలని తూర్పు పాకిస్తాన్‌ను ముస్లిం మయం చేయాలని పాకిస్తాన్ ఉద్దేశ్యంగా తేలిపోయింది.

హిందువులవలెనే క్రైస్తవులుకూడా మత విద్వేషానికి, పాక్ అధికారుల దురాగ్రహానికి గురియై భారతదేశానికి వలస రావలసిన స్థితి ఏర్పడటం విచారకరమే అయినా ఇదీ ఒకందుకుమేలే పాకిస్తానీల మతోన్మాద మెటువంటిదో, ఎంతటి అమానుష కృత్యాలకైనా ఎలా వెనుదీయరో ప్రపంచంలో క్రైస్తవ మత సంస్థలు, క్రైస్తవ రాజ్యాలు తెలుసుకోగల అవకాశమేర్పడింది క్రైస్తవుల వలస విషయంలో నిండ యావత్తు భారతదేశంపై నెట్టి ప్రపంచాన్ని మభ్యపరచాలని అధ్యక్షుడు ఆయూబ్ పాక్ మంత్రులు, అధికారులు ఎంతో ప్రయత్నిస్తున్నారుకాని లాభం లేదు ఈ పాటికే వివిధ దేశాల పత్రికావిలేఖరులను ఈ వలస ఆకర్షించిందంటే, యథార్థాలు పూర్తిగా వెలుగులోకిరాక క్రైస్తవ రాజ్యాలకు కనువిప్పుగాక తప్పదు.

వలస వచ్చేది హిందువులైనా, క్రైస్తవులైనా మనకు ఒక్కటే. వారందరికీ పునరావాసం కల్పించాల్సిన బాధ్యత మనపైఉంది ఇప్పటికి అనేక ఇబ్బందులతో సతమతమవుతున్నా అస్సాం, పశ్చిమ బెంగాల్‌పై మరింత భారం మోపకుండా దీనినొక జాతీయకార్యక్రమంగా ఎంచి, బాధ్యత యావత్తూ కేంద్రం తనపైవేసుకోవడం సంతోషం అయితే పాకిస్తాన్ వ్యూహం ఫలించేట్లుగా అక్కడు ఉన్న అల్పసంఖ్యాకులందరూ భారతదేశానికి వలస రావాలని కోరుకోవడం తప్ప, ఆ వలసను ఆపగల మార్గం లేదా? పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకులకు రక్షణ ఒసగూడేట్లు చేయలేమా అన్న సంగతి ఆలోచించాలి ఈ సందర్భాలలో ఈ సమస్యను సమితికి తీసుకొనిపోవాలని, పార్లమెంటులో కొందరు సభ్యులు పదేపదే కోరుతున్నారు సమితికి వెళ్లడం, ప్రపంచ కృషిని పాకిస్తాన్ దుష్కృత్యంపై కేంద్రీకరించడానికి ఒక మార్గమేఅయినా, అది సమస్యను పరిష్కరించలేకపోగా మరింత క్లిష్ట పరుస్తుంది ఈ విషయంలో మనకు కావలసినంత అనుభవం ఉండనే ఉంది కనుక వివిధ రాజ్యాలకు సంగతి సందర్భాలను నేరుగా తెలిపి, క్రైస్తవుల వలస మూలంగా క్రైస్తవ సంస్థలలో రగులుతున్న నిరసనను మనకు అనుకూలంగా సమీకరించుకుని పాకిస్తాన్‌పై గట్టి ఒత్తిడి తెచ్చి తద్వారా వలస నిరోధించడం ఉత్తమ మార్గం.

మార్చి 13న పార మెంటు ముందు ప్రదర్శనలు

సోషలిస్టుపార్టీ కార్యక్రమం

న్యూఢిల్లీ, మార్చి 4 మార్చి 13 న సోషలిస్టుపార్టీ పార్లమెంటు భవనం ముందు పెద్ద ఊరేగింపును, ప్రదర్శనాన్ని జరుపుతుందని ఆ పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ రాజ్ నారాయణ్ సింగ్ నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు

ఈ ఊరేగింపులో దాదాపు లక్షమంది పాల్గొనవచ్చునని, డా॥ రామ్ మనోహర్ లోహియా ఈ ఊరేగింపును నడిపిస్తారని గూడా ఆయన చెప్పారు

ధరలపై అదుపు, చిన్న భూపన్నులపై శిస్తు రద్దు, బ్యాంకుల జాతీయం, పెద్ద పరిశ్రమలు జాతీయం, ఇంగ్లీషు రద్దు, జాతీయ భాషల ప్రచారం, అవినీతి నిర్మూలనం—మొదలైన కోర్కెలను తీర్చవలసిందిగా ఈ ప్రదర్శనలు కోరగలరని శ్రీ సింగ్ అన్నారు

భారత గస్తీలతో పాకిస్తానీల ఘర్షణ

5 గురు విరోధుల వధ

న్యూఢిల్లీ, మార్చి 4 కాశ్మీర్‌లో పోరా ప్రాంతంలో జిడోడ్‌కాండువద్ద భారత గస్తీ దళాలకు, సాయుధ పాకిస్తానీలకు జరిగిన సంఘర్షణలో 5 గురు పాకిస్తానీలు హతులైనారు

ఈ సంఘటనను గూర్చి దర్యాప్తు చేసుడానికి సమితి ప్రతినిధి అక్కడకు వెళ్లారు ఇంకా వివరాలు పూర్తిగా తెలియలేదు

5 ఎకరాల రైతుకు శిస్తు మినహాయింపు

లోక్ సభ బడ్జెట్ చర్చలో కాంగ్రెస్ సభ్యుని సూచన

న్యూఢిల్లీ, మార్చి 4. రూ. 3600 ల సాలుసరి ఆదాయంగలవారిని రాబడి పన్నునుంచి మినహాయించినట్లే, 5 ఎకరాలలోపుభూమి కలరికి వాశిస్తు లేకుండా చేయాలని ఇవ్వాళ లోక్ సభలో శ్రీ మాన్‌సింగ్ పటేల్ (కాం-గుజరాత్) సూచించారు

బడ్జెట్‌పై రెండవరోజు జరిగిన చర్చలో పలువురు సభ్యులు బహుసామాన్యంపై పన్ను భారం తగ్గించాలనీ, ధరల పెరుగుదలను అరికట్టాలనీ కోరారు

ఒరిస్సా ముఖ్యమంత్రిపై ఆరోపణల విచారణకు ఒక కమీషన్ వేయాలని ప్రజాసోషలిస్టు పార్టీ బృందం నాయకులు ఎస్ ఎన్ ద్వివేది కోరారు

ఈ బడ్జెట్ ప్రతిపాదనలనుచూస్తే సోషలిజం ఇంకా మారేడుడ్లకుగాని బట్టేటట్టు లేదనీ, ఆని ప్రభుత్వ పరిశ్రమల విధానకర్మానానికీ, ప్రణాళిక సిద్ధాంతానికీ ప్రతికూలంగా వున్నవనీ కమ్యూనిస్టు సభ్యుడు హోంమీదాజీ విమర్శించారు

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్ ఆర్ మొరార్కా ప్రభుత్వం అంచనాల సంఘం జమా ఖర్చుల పరిశీలన సంఘం మొదలైన వాటి ఎత్తివేతలను శ్రద్ధగా గమనించి దుబారా ఖర్చును తొలగించాలని అన్నారు బడ్జెట్ లయారు చేయటంలో ఆర్థిక మంత్రి అనుసరించే విధానం మొత్తంమీద బాగానే వున్నదన్నారు ఎక్కువ ఆదాయాలవారికి ఎట్టి ఉపశమనం లేదనేదానితో తాము అంగీకరించమన్నారు

శ్రీ ఎస్ ఎన్ ద్వివేది గవర్నరు పదవి దుబారాకు ముఖ్యచిహ్నమనీ, గనుక ఆ పదవిని రద్దుచేయాలనీ అన్నారు ఉన్నత స్థానాలలో అవినీతిని అరికట్టటం అవసరం అంటూఆయన ఒరిస్సా ముఖ్యమంత్రిపై ఆరోపణలను ప్రస్తావించారు బడా వ్యాపారస్థులకూ, కాంగ్రెస్‌కూ ప్రభుత్వానికీ మధ్య ఎంత సాన్నిహిత్యమున్నదో సిరాజుద్దీన్ వ్యవహారంవల్ల బట్టబయలైందన్నారు ప్రభుత్వధ దుబారాను తొలగించకపోతే ప్రజల అసంతృప్తి పెచ్చుపెరిగి వారు ఏ పన్నునూ కట్టని పరిస్థితి ఏర్పడగలదని హెచ్చరించారు

శేఠ్ గోవిందదాస్ పేద ప్రజలపై పన్ను భారం తగిస్తే ప్రస్తుత ఆర్థిక వ్యత్యాసాలు తగ్గి సోషలిజం దగ్గరపడుతుందన్నారు

శ్రీ బనార్సీప్రసాద్ సిన్హా (కాం-బీహార్) ఎక్కువ భూమిని సాగుక్రిందికి తేవాలనీ, ఇంత భూమిలో ఇంత పంట పండించాలని నిర్ణయించాలనీ, అ పని చేయని రైతులనుంచి ఆ భూమిని ప్రభుత్వం వశపర్చుకోవాలనీ అన్నారు

కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకం

బడ్జెట్ కాంగ్రెస్ విధానాలకు అనుగుణంగా లేనీ పెట్టుబడిదారులనే సంతోషపెట్టేటట్టుగానే వున్నదనీ శ్రీ శంకరరావు మోరే (కాం-మహారాష్ట్ర) అన్నారు వ్యవసాయానికీ, పరిశ్రమలకూ గల సంబంధం పూర్తిగా విస్మరించబడిందన్నారు

శ్రీ హోమీదాజీ (క-మధ్యప్రదేశ్) పన్నుల రాయితీనీ పెట్టుబడిదారీ వర్గాలకే ఇచ్చారు కాని సామాన్యజనానికి ఏమీ లేదన్నారు బడ్జెట్ ప్రతిపాదనలు ప్రయివేటు వ్యాపార రంగం వ్యాప్తికి దోహదమవుతాయన్నారు వరదేశ ప్రయివేటు పెట్టుబడులను లక్రర్చించే ప్రయత్నం సోషలిస్టు లక్ష్యాల సాధనకే కాక, దేశాభివృద్ధికీ, ఆర్థిక స్వాతంత్ర్యానికే కూడా పోటీకరం కాగలదన్నారు

శ్రీ కమలనయన బజాజ్ నిర్బంధ డిపాజిట్ పథకం రద్దును పార్థించి, అన్యూయిటీ పథకాన్ని కొనసాగించాలన్నారు పరిశ్రమల సత్వరాభివృద్ధికి లర్థికమంత్రి తగు ప్రోత్సాహం కలిగించవలదన్నారు

శ్రీ ఎం ఎస్ ఆనే (స్వ-మహారాష్ట్ర) బడ్జెట్ ప్రతిపాదనలవల్ల పన్నుకారు జనానికి ఏమీ లాభంకలదన్నారు ప్రభుత్వోద్యోగులకు ఇంకా ఎక్కువ సదుపాయాలు అవసరం అన్నారు

శ్రీమతి విజయరాజే (స్వ పా-బీహార్) ఈ బడ్జెట్‌వల్ల ప్రభుత్వ గుత్తాధిపత్యం పెరుగుతుందనీ, ప్రయివేటు రంగం విలువ మైపోవటం జరుగుతుందనీ అన్నారు

డాక్టర్ ఎల్ ఎం సింఘ్వీ (స్వ రాజ) గుత్త యాజమాన్యాల పరిశీలనకు కమీషన్ నియమించడాన్ని హర్షించారు కంపెనీల లాభాలపై పన్నుటాక్సుకు తగ్గించాలనీ, డిపెండ్లపై పన్ను వేయరాదనీ అన్నారు

చిన్నపిల్లలలో ధూమపానం నిషేధం

రాష్ట్రాలకు కేంద్రం సలహా

న్యూఢిల్లీ, మార్చి 4 చిన్నపిల్లలు, పిన్న వయస్కులు, పొగతాగకుండా అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలను కేంద్రంకోరినట్లు ఆరోగ్యశాఖ ఉపమంత్రి డా డి ఎస్ రాజు ఇవాళ రాజ్యసభలో చెప్పారు

చిన్నపిల్లలు ధూమపానం చేయకుండా నిషేధించేందుకు కేంద్రప్రభుత్వం ఏదైనా శాసనం నంచెస్తుందా అని సభ్యులు అడిగారు

బహిరంగ స్థలాలలోపిల్లలు పొగతాగకుండా నిషేధించే శాసనసంబంధమైన ఏర్పాటు చాలా రాష్ట్రాలలో ఉన్నందున కేంద్రప్రభుత్వం శాసనంచేయాల్సిన అవసరంలేదని మంత్రి చెప్పారు

కేంద్ర ఆరోగ్య విద్యాసంస్థ, రాష్ట్రీ సంస్థలు ధూమపానంవల్ల కలిగే చెడు పరిణామాలను తెలిపే పోస్టర్లు, కరపత్రాలు ప్రచురిస్తున్నాయని కూడా ఆయన తెలియజేశారు

ధూమపానం గురించి వైద్యుల ప్రామాణికమైన అభిప్రాయ మేమిటని ప్రశ్నించగా, ధూమపానం చెడ్డదని, గుండె జబుబుకు ఉపశిత్తులలో పుట్టుకురుపుకు దారితీస్తుందని వైద్యుల అభిప్రాయం అని మంత్రి జవాబిచ్చారు

ఆంధ్రలో జయప్రకాశ్ పర్యటన

హైదరాబాద్, మార్చి 4 శ్రీ జయప్రకాశ్ నారాయన్ మే 15 నుండి 25 వరకు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు

మలేసియాపై శాంతి చర్చలు

బాంకాక్‌లో 5 వ వరున ప్రారంభం

బాంకాక్, మార్చి 4 మలేసియా ఫెడరేషన్ నిర్మాణాన్ని గూర్చిన తగాదాపై తిరిగి గతరాత్రి ఇవ్వట ఇండోనీషియా, మలేషియా ఫిలిప్పైన్‌ల తాలూకు ఉన్నతస్థాయి మంత్రులు 5 వ వరున చర్చలు ప్రారంభం చేశారు

ఇండోనీషియా, మలేషియా వైఖరులలో మార్పు ఏమీ కన్పించక పోవడంవల్ల, ఈ సమాలోచనల ఫలితం పట్ల, ఈ వ్యవహార శాంతియుతంగా పరిష్కారం కావడం పట్ల పరిశీలకులు అంతగా ఆశాభావాన్ని వ్యక్తం చేయడంలేదు

అయితే ఈ 24 గంటలలోను జరిగే మంతనాలు అతి ప్రధానమైనవిగా పేరు పొందుతున్నారు

మలేషియన్ బోర్నియోలోని గెరిల్లాలను ఇండోనీషియా ఉపసంహరించాలని మలేషియా కోరుతోంది అంతేగాక యుద్ధవిరమణకు ఇండోనీషియా చాలాసార్లు భగ్నంచేసినట్లుగా గూడా ఈ మంతనాలలో మలేషియా ఆరోపించింది

ఇకముందు ఆటువంటి పనులు జరగవని ఇండోనీషియా విదేశాంగమంత్రి పామిఇచ్చారట యుద్ధ విరమణకు, రాజకీయ పరిష్కారానికి ముడిపెట్టాలని ఆయన కోరగా, మలేషియా ప్రతినిధి టున్ రజాక్ తిరస్కరించారట.

పించనులపై వృత్తిపన్ను సుప్రీంకోర్టు తీర్పు ప్రభావం

మద్రాస్, మార్చి 4 పించనులపై వృత్తి పన్ను విధించకూడదంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పువల్ల నగరములో మూడు వేల మంది పించనుదార్లకు లాభిస్తుందని తెలుస్తున్నది వృత్తి పన్నుల ద్వారా కార్పరేషన్‌కు వచ్చే ఆదాయం రు 16 లక్షల వరకు ఉండగా ఈ మినహాయింపు వల్ల వచ్చే నష్టము రు 16,000ల వరకు ఉండవచ్చు రిటైరు అయిన తరువాత గ్రామాలకు వెళ్లి పోయిన పించనుదార్లు కూడా కొంత మంది ఉంటారు

రోడ్డురవాణాకార్పరేషన్

హైదరాబాద్, మార్చి 4 శ్రీ బి కె నెహ్రూ రాజీనామా వలన ఏర్పడిన ఖాళీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ చైర్మన్ శ్రీ ఎస్ పి సేన్‌ను ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పరేషన్ సభ్యుడుగా నియమించారు

నీత్యపరిపాలనా సమస్యలతో నాకు సంబంధంలేదు

శాసనసభ కాంగ్రెస్ పక్షసమావేశంలో నాయకుడు శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4 "తాము ముఖ్యమంత్రి పదవిత్యజించి కొత్త ముఖ్యమంత్రి వచ్చినా, శాసనసభా కాంగ్రెసు పక్ష నాయకత్వమును వదలనందువల్ల, అది 'పాదుకా పట్టాభిషేకము' అని, అభినవ ప్రతాపరుద్రీయమును" అని ఒకరిద్దరు అనడము, ఆపించడము, వ్రాయడము చేస్తున్నారనీ, అది తగదాలను పెంచడానికి చేసే పనియనీ, దానిని లక్ష్యము చేయవలసినదేమీ లేదనీ మాజీ ముఖ్యమంత్రి, శాసనసభా కాంగ్రెసు పక్ష నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న జరిగిన శాసన సభా కాంగ్రెసుపక్ష సమావేశములో ఉపోద్ఘాత ఉపన్యాసములో తెలిపినట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది

ముఖ్యమంత్రిపదవి వదలివేశాక తమకు పెద్ద భారము దిగిపోయినట్లు వున్నదనీ, నిత్య పరిపాలనా వ్యవహారాలలో తాము జోక్యము కలుగ చేసుకోదలచుకోలేదనీ, బడ్జెటుపై చర్చకు ముఖ్యమంత్రి ఇచ్చిన సమాధానము పాందగా సమర్థముగా, ప్రశంసనీయముగా వున్నదని అన్నారట

ఇక మంత్రివర్గములో కొత్తవారు రావడానికి ఎవరో ఎవరినో వద్దని చెప్పినందువల్ల జరుగలేదు కొందరు అంటున్నారనీ, తాము బాధ్యుడని కొందరు అక్కడో, ఇక్కడో చెపుతున్నారనీ, కాంగ్రెసు అధ్యక్షులే మంత్రివర్గ విస్తరణ అనవసర మన్నందున అల్లా జరిగిందనీ నాయకులు అన్నారుట మంత్రివర్గము సంగతి వచ్చినప్పుడు తాము ముఖ్యమంత్రి పదవినుండి తొలగకముందే బొంబాయి మంత్రివర్గములో 25 మంది వున్నా మద్రాస్‌లో 8 మందే వున్నారనీ శ్రీ కామరాజ అందువల్లనే మంత్రివర్గము వున్నదనీ పుకార్లు వున్నవనీ, ఎవరిని దీనికి విమర్శించరాదనీ హితవు ఇచ్చినట్లు తెలుస్తోంది

నూలు మిల్లులు

—చిన్న పడుకుసాధనాలు

చేనేత పరిశ్రమ ప్రయివేటు రంగంలోని మిల్లులపై నూలు కొరకు ఆధారపడవలసిన పరిస్థితులేర్పడముతో చేనేత పరిశ్రమికులు అడుగడుగునా అనేక చిక్కులను ఎదుర్కొనవలసి వస్తున్నది దేశములోగాని విదేశాలలోగాని బట్టలకు గిరాకీ ఏర్పడిన సమయములో చేనేత పరిశ్రమకు కావలసిన నూలు లభించదు అప్పుడు లభించే ఆ కొద్ది నూలు సరైన నాణ్యం కలిగిందిగా ఉండకపోవడం అటుంచి, ధరలు చుక్కలు చూస్తూ ఉంటాయి ఆ విపరీతమైన ధరలకు నూలు కొని, నేతచేసి, గంజి పిట్టకు సరిపడిన సంపాదన చేయకలగడం కూడా సాధ్యంకాదు అట్టి దిక్కుమాలిన జీవనం సాగించుటకైనా నెల పొడవునా పని కలిగి ఉండటానికి కావలసినంత నూలు లభ్యం కాదు బట్టలకు గిరాకీ తగ్గితే మార్కెట్టులో కొల్లలుగా నూలు లభిస్తుంది అప్పుడు నేసిన బట్ట విడుదలకవకాశం ఉండదు ఈ విధంగా నూలు లభించినా, లభించకపోయినా చేనేత పరిశ్రమికుని జీవితం మాత్రం పరకాష్ఠ ప్రాయంగానే ఉంది

ఈ పరిస్థితుల మధ్యనే సొంతంగా నూలు మిల్లు ఏర్పాటు చేసికోవడం వలన ప్రయోజనం ఉంటుందన్న నమ్మకముతో, దేశం మొత్తంలో ఆంధ్ర చేనేత పరిశ్రమికులు అట్టి ప్రయత్నానికి ముమ్మరంగా పూనుకొని, ప్రభుత్వం యొక్క సహాయములేకనే సొంతంగా 40 లక్షల రూపాయల పెట్టుబడిని సమకూర్చుకొని, గుంతకల్లులో సహకార పద్ధతి పై ఒక నూలు మిల్లును పది సంవత్సరాల క్రిందట స్థాపించుకొన్నారు ప్రారంభములో స్థాపించిన 11 వేల కదుళ్లకు మరో 9 వేల కదుళ్లను కలపుకొని ఈ నాడు గుంతకల్లు సహకార నూలు మిల్లు 20 వేల కదుళ్లతో పనిచేస్తూ ఉంది మరో 4 వేల కదుళ్లను స్థాపించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి ప్రస్తుత మిలు ఆంధ్రలోని చేనేత సహకార సంఘాల వాడకమునకు కావలసిన నెలకు 20 26 లక్షల రూపాయల పెట్టుబడితో నిర్మించే మిల్లులో చేనేత పరిశ్రమికులు నూలునునేలకు ఒక నెయ్యి చేళ్లవరకు ఉత్పత్తి చేస్తూ ఉంది ఆ తర్వాత 12 వేల కదుళ్లతో హైదరాబాదులో ఒక సహకార మూలుమిల్లు స్థాపించబడింది 3వ సహకార మూలుమిల్లు చీరాలలో స్థాపించబడి, పనిచేస్తూవుంది

మూడవ పంచవర్ష ప్రణాళిక కాలములో మరో 6 మిల్లులను సహకార పద్ధతిపై చేనేత పరిశ్రమికుల ప్రయోజనం కొరకు స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించింది మొదటి మిల్లు నిర్మాణమునకు కావలసిన పెట్టుబడి మొత్తం 40లక్షల రూపాయలను చేనేత సహకార సంఘాలే సమకూర్చుకొన్నాయి ఆ తర్వాత స్థాపించబడిన హైదరాబాదు, చీరాల మిల్లులలో ప్రభుత్వం నూటికి 51 వంతుల వాటా ధనాన్ని సమకూర్చింది చేనేత పరిశ్రమికులు ఈ రెండు మిల్లులలోను సమకూర్చుకొన్న వాటా ధనం 20లక్షలుకాగా ప్రభుత్వం సమకూర్చిన వాటాధనం 20 లక్షలు గుంతకల్లు మిల్లులో కూడా ఈ పద్ధతి ప్రకారం ప్రభుత్వము వాటా ధనాన్ని సమకూర్చాలన్న చేనేత పరిశ్రమికుల ప్రతిపాదన ఇంతవరకు పూర్తిగా అమలు కాలేదు

12 వేల కదుళ్లతో ఒక నూలు మిల్లు నెలకొల్పడానికి పూర్వం 40— 45 లక్షల రూపాయల పెట్టుబడి కావాలి ఉత్పత్తిని కొనసాగించటానికి మరో 15— 20 లక్షల రూపాయల వరపతి కావాలి కాని ఇప్పటి పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి భవనాల నిర్మాణమునకు కావలసిన ఇనుము సిమెంటు, రాయి, సున్నం ధరలు పెరిగాయి. నిర్మాణం ఖర్చులు కూడా పెరిగాయి ఇక యంత్రాల ధరలు అందుబాటులో లేకుండగానే ఉన్నాయి ఈ అన్ని కారణాలవల్ల 12 వేల కదుళ్లతో ఒక నూలు మిల్లు నిర్మాణము చేయటానికి కనీసంగా 55— 60 లక్షల రూపాయలు కావాలని ప్రభుత్వమే అంచనా వేసింది ఉత్పత్తిని సాగించటానికి కావలసిన వరపతి పరిస్థితులు, ప్రదేశాన్ని బట్టి 15— 20 లక్షలకు తగదు ఇంత పెట్టుబడి ధనముతో ఏర్పాటు కావున్న సహకార నూలు మిల్లులను లాభసాటిగా నిర్వహించడం చాలా కష్టంతో కూడుకొనినదిగా కనిపిస్తున్నది ప్రయివేటు రంగంలోని మిల్లుల పరిస్థితులు వేరు ఆ మిల్లులు లాభాలు సంపాదించటానికి అనుసరించే మార్గాలు సహకార నూలు మిలులు అవలంబించజాలవు

60 లక్షల రూపాయల పెట్టుబడితో నిర్మించే మిల్లులో చేనేత పరిశ్రమికులు ప్రభుత్వం కలిసి చెల్లించే వాటాధనం 25 లక్షలుగా ఉండవచ్చును మిగిలిన 35 లక్షలను ప్రభుత్వ హామీపై ఆర్థిక సహాయ సంస్థలనుండి నూటికి రు 7½ వడ్డీకి పొందటం సాధ్యపడుతుంది. ఆ తర్వాత ఉత్పత్తి కార్యక్రమానికి కావలసిన 15— 20 లక్షల బుణాన్ని కూడా నూటికి రు 7½ వడ్డీకి బ్యాంకులనుండి పొందాలి 12 వేల కదుళ్లతో ఒక మిల్లును నడపటానికి, చేనేత పరిశ్రమికులు, ప్రభుత్వం సమకూర్చుకొనగల 25 లక్షలు పోను, 50 లక్షల రూపాయల వడ్డీ చెల్లించవలసి వుంటుంది అనగా సంవత్సరానికి వడ్డీ క్రింద చెల్లించవలసిన మొత్తంరు 3¾ లక్షలు మిల్లు భవనాల ఖరీదు 10— 15 లక్షలవరకు ఉండవచ్చును ఈ 10— 15 లక్షలమీద నూటికి 5 రూపాయల చొప్పున 40— 45 లక్షల ఖరీదు చేసే యంత్రాల పైన నూటికి 10 చొప్పున అరుగుదల ప్రత్యేకించాలి అనగా 75 వేల రూపాయలు భవనాలమీద, రు 4½ లక్షలు యంత్రాల పైన అరుగుదల క్రింద ప్రత్యేకించాలి వడ్డీ క్రింద భవనాలు, యంత్రాల అరుగుదల క్రింద కలిపిన మొత్తం సాలుకు రు 9 లక్షలు తగదు ఇంత పెట్టుబడి ధనముతో ఏర్పాటు కావున్న సహకార నూలు మిల్లులను లాభసాటిగా నిర్వహించడం చాలా కష్టంతో కూడుకొనినదిగా కనిపిస్తున్నది ప్రయివేటు రంగంలోని మిల్లుల పరిస్థితులు వేరు ఆ మిల్లులు లాభాలు సంపాదించటానికి అనుసరించే మార్గాలు సహకార నూలు మిలులు అవలంబించజాలవు

60 లక్షల రూపాయల పెట్టుబడితో నిర్మించే మిల్లులో చేనేత పరిశ్రమికులు పని చేయాలి మిల్లులో ఏ భాగంలో పని కొరవడినా, చివరకు నూలు ఉత్పత్తి పడిపోయే ప్రమాదం ఉంది. ఎప్పుడు తెగిన పోగును అప్పుడే అతకకపోయిన యెడల ఆ కదుళ్లపైన ఉత్పత్తి పడిపోతుంది కొన్ని సందర్భాలలో కొన్ని కదుళ్లు పనిచేయజాలని పరిస్థితులు కూడా సంభవించడం సహజంగానే జరుగుతూ ఉంటుంది మిల్లు కార్మికులు యెల్లప్పుడు అందరు హాజరు కావాలి అది సాధారణంగా జరగదు ఈ అన్ని జాగ్రత్తలు తీసికొని, మిల్లును మూడు షిఫ్టులు పని చేయించితే అనగా 22½ గంటల కాలము పని చేయిస్తే 12 వేల కదుళ్లు కలిగిన మిల్లులో రోజుకు 10 బేళ్ల నూలు ఉత్పత్తి అవుతుంది. బేలు ధర 1320 రూపాయలు పదిబేళ్ల ధర 13,200 రూపాయలు వెలకునే పేయు రోజులు 25 ఉంటాయి. కాబట్టి ఒకనెలలో అయ్యే ఉత్పత్తి ధర రు. 3,30 000 కాబట్టి ఒక సంవత్సరం కాలములో జరిగే ఉత్పత్తి ధర రు. 39,60,000 అంటే సరిగా రు 40 లక్షల ఉత్పత్తి కూడా జరగదు ఈ ఉత్పత్తి నుండి వడ్డీలు, భవనాలు యంత్రాలమీద అరుగుదల సంపాదించటానికి 9 లక్షలు రావాలి అనగా మాటికి 25 రూపాయల లాభము సంపాదించితే, వడ్డీలు, అరుగుదల భరించగా, ఒక లక్ష రూపాయల లాభము మిగులుతుంది అందువల్లనే 12 వేల కదుళ్లు కలిగిన మిల్లును ఆడిస్తే లాభాలు వచ్చే అవకాశం లేదని ఈ పరిశ్రమలోని నిపుణులు అంటున్నారు కావున క్రొత్తగా నిర్మించ దలచుకొన్న మిలు అను 24 వేల కదుళ్లతో స్థాపించడము అవసరము అయితే అందుకు వలయు పెట్టుబడిని సమకూర్చుకోవడం సహకార రంగములో సాధ్యమయ్యే పనిగా లేదు 12 వేల కదుళ్లతో నిర్మించదలచ కొన్న

మలేసియా:

యుద్ధవిరమణవివాదంపై బాంకాక్ చర్చలు విఫలం

దేశరక్షణకు తుంకు విజ్ఞప్తి

బాంకాక్, మార్చి 4 మలేషియన్ బోర్నియోలో యుద్ధ విరమణ వ్యవహారంపై ఇక్కడ మలేషియా, ఫిలిప్పైన్‌లో ఇండోనేషియాలుమధ్య మంతనాలు విఫలం అయినట్టు ఫిలిప్పైన్ విదేశాంగ కార్యదర్శి శ్రీ నాల్వాడోర్‌లాపెజ్ ప్రకటించారు

యుద్ధ విరమణ వ్యవహారం షరతులు పరిపక్వతలుపై ఏకీభావం కుదరనందువల్ల ఈ మంతనాలు విఫలమైనట్లు ఆయన పేర్కొన్నారు

ఈ మూడు దేశాల తాలూకు ఉన్నత స్థాయి మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

ఇందులో ఇండోనేషియా గెరిల్లా సైన్యం ప్రధాన విషయంగా చర్చలు జరిగాయి ఇప్పుడు ఇవి భగ్నం కావడంవల్ల, ఇప్పుడే అంతంతమాత్రంగా ఉన్న ఈ యుద్ధ విరమణ వ్యవహారం ఇప్పుడు మరీ అధ్వాన్నం అయిపోతుందని పరిశీలకులు భావిస్తున్నారు

ఈ సంవత్సరం ఇంత వరకు బోర్నియో అడవులలో జరిగిన పోరాటాలలో 200 మంది దాకా మరణించినట్లు తెలుపబడుతున్నది

ఈ వంతెనలలో మలేషియా ఇండోనేషియాను, ఈ తన గెరిలాలను ఉపసంహరించ మనికోరింది గెరిలాలను ఉపసంహరించడానికి బదులు ఇంకా అదనంగా సైన్యాన్ని పంపిస్తున్నదని ఆరోపించింది

మలేషియా తగాదా పరిష్కారం అయ్యే వరకు గెరిలాలను ఉపసంహరించటం జరగదని ఇండోనేషియా విశదం చేసింది

ఈ మంతనాలు విఫలం అయిన తర్వాత పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇండోనేషియా విదేశాంగ మంత్రి డా సుబాంద్రియో ఇటా అన్నారు "బోర్నియో అడవులలో తిరుగుతున్న గెరిల్లాలు నిజంగా గెరిల్లాలు కారు వాళ్లు వాలంటీర్లు ఇప్పుడు డా మకర్సో ఉత్తర్వు చేసిన వారు ఆ ప్రాంతాలను వదిలిరారు

ఇండోనేషియా సైన్యం మంచి ఎడ్రత్కొక్క ఒడిసి రెగ్యులర్లే ఈ వాలంటీర్లు బోర్నియో మలేషియాను స్వతంత్రేచ్ఛిస్తున్నప్రజలతో కలిసి పోరాటం సాగిస్తున్నారు వారితో మాకు సంబంధం లేదు వారి మీదకు అదుపులేదు

"మలేషియా వివాదాన్ని గూర్చి రాజకీయ పైన పరిష్కారం కోసం మంతనాలు ప్రారంభం కావడానికి మలేషియా పెడుతున్న షరతుల మూలంగానే ఈ మంతనాలు విఫలమైనాయి. ఈ సమాలోచనలు ప్రారంభం కావడానికి ముందు ఇండోనేషియా తన సైన్యాలను, 'రెగ్యులర్లను,' 'రెగ్యులర్లను' గూర్చి ఉపసంహరించాలని మలేషియా కోరుతోంది "

పూర్తి పరిష్కారం మంతనాలు, ఈ సేవల ఉప సంహరణ ఒక్కసారి జరగడం బాగుంటుంది ఇండోనేషియా చేసిన సూచనను మలేషియా తిరస్కరించింది ఈ ఉపసంహరణ వ్యవహారాన్ని అధినాయక పథకు వదిలిపెట్టడానికి గూడా మలేషియా ప్రతినిధి శ్రీ రజాక్ అంగీకరించలేదు

శ్రీ రజాక్‌తో మంతనాలు జరపడం కష్టం అయినా చాలా సెంకిమనిషి అని డా మలాంద్రియో అన్నారు

బాంకాక్‌లో ఈ మంతనాలు విఫలం అయిన తర్వాత మలేషియా ప్రధాని టులకు బ్బుల్ రహ్మాన్ లాంపూర్‌లో ఒక ప్రకటన చేస్తూ "మలేషియాకు నాశనం చెయ్యాలనుకుంటున్న దుష్ట శక్తుల నుండి దేశాన్ని రక్షించుకోడానికి ప్రజలంతా సిద్ధంగా ఉండాలి అంటు ఒక విజ్ఞప్తి చేశారు

యుద్ధ విరమణను గూర్చి ఇండోనేషియా మొండి వైఖరి మూలంగానే ఈ మంతనాలు భగ్నం అయినట్లు అయిన విశదం చేశారు

"మన జాతి చరిత్రలో ఇప్పుడు అతి క్లిష్ట సమయం దాపరించింది ఈ ఈ పరిస్థితిలో మనల్ని రక్షించేందుకు, ఆశ్రయం ఇచ్చేందుకు భగవంతుణి ప్రార్థిస్తున్నాము" అన్నారు

ధాన్యోత్పత్తి లక్ష్యాలు

(1 వ పేజీ తరువాయి)

ఎరకమ్రింద 85 గొట్టపు బావులు దింపుటకు 1964-65 లో మైనరు ఇరిగేషను కార్యక్రమాలకు రు 21 95 లక్షలు వ్యవసాయదార్లకు వ్యక్తిగతమ అప్పులు ఇచ్చుటకు రు 5 25 లక్షలు కేటాయించినట్లు ఈ ఆ వ్య ల మ మధ్యరకము, మైనరు ఇరిగేషన్ పథకాలవలన వెంటనే ప్రయోజనము పొందని ప్రాంతంలో లిఫ్టు ఇరిగేషన్ సహకార సంఘాలుగా ఏర్పడే రైతులకు 'ఇస్తారని వ్యవసాయ మంత్రి చెప్పారు

అడవులశాఖ

అడవులశాఖ ఎద్దుపై వ్యవసాయ మంత్రి ఇలా చెప్పారు "ఆంధ్రప్రదేశ్‌లో 25,526 చదరపుమైళ్ల అడవులు వున్నాయి మొత్తము భూమి విస్తీర్ణములో ఇది 24% జాతీయ అడవులు విధానము సమసరించి భూమి విస్తీర్ణములో మూడవ వంతు అడవులుక్రింద వుండాలని నిర్ణయించబడింది

ఆటవీ సంపదను వినియోగములోకి తీసుకొని రావడానికి ప్రభుత్వము అత్యంత శ్రద్ధ తీసుకుంటున్నది 1964-65 లో అడవుల నుండి ఆదాయం రు 401,99 లక్షలవరకు రావచ్చును అటవీశాఖ కృష్ణ ఫలితముగా అడవులలోని చేరాల సందర్భమున 150 లారీలు కొన్నుటద్వారా ప్రభుత్వమ స్వాధీనమయ్యాయి ఈశేసు లన్నిటిలో ఉన్నత న్యాయస్థానాల్లో లిటిగేషన్ నడుస్తున్నాయి అడవుల బ్యాకులలో దొంగతనముగా పోగును రోధించడానికి ఆ ప్రాంతములను సర్వే చేసి రాళ్లగుట్టలు (కైరన్స్) వేయడంద్వారా సమంఘటితము చేయడలచారు మీర్ ఆలం చెరువు దగ్గరి జంతువ్రదర్శన జనాన్ని బాగా ఆకర్షిస్తున్నందుకు సంతోషముగావుంది మైసూరు, ఢిల్లీజంతు ప్రదర్శనశాలనుండి కొన్ని జంతువులను, అస్సాం నుండి ఖడ్గమృగమను సంపాదించదలచాము 1964-65 లో 4765 యకరాలలోకి, 205 యకరాలలో ఈ కిష్టప్స్ 580 యకరాలలో సర్వి, 50 యకరాలలో పేతకార్డు 100 యకరాలలో చంకడపెంచ దలచాము తృతీయప్రణాళికలో ఇందు నిమిత్తము 11026 లక్షలు ఖర్చు అవుతుంది రాజమండ్రిలో సమగ్రంపవు మిల్లు ఎర్నాణము పూర్తి గావచ్చింది త్వరలోసేవని ప్రారంభమవుతుంది

"అవును, గేదెజాతిని వృద్ధిచేయుటకు గాను ఆంధ్రప్రదేశ్‌లో 33 లక్ష గ్రామ కేంద్రాలు ఏర్పాటుచేయబడినవి రాష్ట్రంలో సాలిపాలవుత్పత్తి 1 55 మిలియన్ టన్నులు వుంది 2 నుంచి 3 కోట్లరూపాయల విలువ గలవెయ్యి ఇతరరాష్ట్రాలకు ఎగుమతి అవుతోంది

ప్రతిసమాజాభివృద్ధి కేంద్రములో ఒకటి రెండు కృత్రిమ లక్ష్యసంపర్కకేంద్రాలను ఏర్పాటుచేయదలచారు" అని వ్యవసాయమంత్రి చెప్పారు

సమగ్రపాల పథకము, కోళ్ళ అభివృద్ధి పథకాలు పాడికేంద్రాలు అభివృద్ధి పథకాలను గూర్చి వివరము చేశారు కృష్ణా జిల్లా, గన రరం నమితిలో పండుల పోషణకేంద్రము, చేపన్ ఫార్మర్ స్థానకు మంజూరు ఇవ్వబడిందని, 1964-65 లో ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభమవుతుందని చెప్పారు

మత్స్య పరిశ్రమ

మత్స్య పరిశ్రమ గూర్చి మంత్రి ఇలా చెప్పారు 'ఆంధ్రప్రదేశ్‌లో మత్స్య పరిశ్రమాభివృద్ధికి మంచి అవకాశాలు వున్నాయి సంవత్సరానికి 1,58 000 టన్నుల సముద్రపు చేపలు, రొయ్యలు, కాలవంనుండి 84 500 మెట్రిక్ టన్నుల చేపలు లభించగలవని అంచనా తాడేపల్లి గూడెం లో 10 టన్నుల ప్రణ ము గల్గిన కోలుస్టోరేజి, అయిదు టన్నుల సమాజముగల్గిన ఐస్‌ప్లాంటులకు ఆర్డర్లు ఇవ్వబడినవి"

మార్కెటింగ్, గిడ్డంగులకు సంబంధించి పర్శీకరణ రెతుస్థాయిలో జరిగే పథకమును మార్కెటింగ్ శాఖవారు తయారుచేశారని పాగాకును కూడా మార్కెటింగ్ నియంత్రణలో చేర్చుటకు వర్గీకరణ చేయవచ్చని వ్యవసాయ మంత్రి అన్నారు రష్యాలాంటి దేశాలకు ఎగుమతిచేసే నిమిత్తము ప్రభుత్వ వాణిజ్య సంస్థ సహకారసంఘాలద్వారా కొంత సరుకును కొనదలచవచ్చని మంత్రి ఆశించారు.

ఆంధ్రప్రదేశ్‌లో 2 45 లక్షల టన్నుల అరటిపళ్లు (బనానా) 1 86 లక్షల టన్నుల నిమ్మపళ్లు వుత్పత్తి అవుతున్నాయన్నారు మద్రాస్‌లోని పళ్ల ఎగుమతి కార్పొరేషన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గూడా భాగస్వామిగా వుందని మంత్రి చెప్పారు

ఫిబ్రవరి 27—న నందిగామ "వేలా" ఉత్సవాలకు వాగార్జునసాగర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ బి వెంకటేశ్వర్లు ప్రారంభోత్సవం జరిపారు

చేనేత నాయకుల షష్టిపూర్తి

షష్టిపూర్తి అనేది వ్యక్తి జీవితములో ఒక విశేష ఘట్టం సాధారణంగా హిందువులు షష్టిపూర్తిని ఒక ఉత్తమ సంస్కారంగా భావిస్తారు అరువదేండ్లు దాటుతుండగనే మనస్సు సహజంగా భగవత్పరంగా కంగా మళుతూ ఉంటుంది ఆ సంస్కారానికి దోహదంగా షష్టి పూర్తి ఉత్సవం జరుపడం పరిపాటి అట్టి ఉత్తములు అరువదేండ్లుగా చేసిన సేవా విశేషాలను స్మరించడం వారి జీవిత క్రమాన్ని ఒక ఎరి పునశ్చరణ చేయడం సమాజ కర్తవ్యముగా కనబడుతుంది

ఇలా అరువది సంవత్సరాలను అతిక్రమించి చేనేత ఉద్యమానికి అండ దండలుగా నిలిచి, యువ జీవుల చన్నాలకి పాటు పడుతూఉన్న నలుగురు పెద్దల షష్టి పూర్తి ఉత్సవము జరపటానికి పూనుకొనటం ఆంధ్ర చేనేతకార్మిక సంఘ అభిమాన విషయము వీ దేశమ వా గ్రామవాసాదె వ్యాలులేక సుఖికంగా ఉండాలంటే వ్యవసాయం, వస్త్ర

[మార్చి 6 సాయంకాలం విజయవాడ జింఖానా మైదానంలో శ్రీ అప్పు గోపాల కృష్ణమూర్తిగారి అధ్యక్షతన జరిగే ప్రత్యేక సమావేశంలో చేనేత నాయకులకు షష్టిపూర్తి ఉత్సవం జరుగబోతున్నది]

పరిశ్రమ కీలకంగా ఉంటాయి తిండికి పిమ్మట గుడ్డకు ప్రముఖ స్థాన మన్నదన్నది నిర్వివాదం ఒకటి ప్రాణపోషణ కువకలిస్తే, మరికటి మానరక్షణకు చేయూత నిస్తుంది చేనేత పరిశ్రమ అన్నది సమాజ జీవితంలో వాస్తవానికి ద్వితీయస్థానాన్ని ఆక్రమించుకొనే ప్రధాన వృత్తి కాని యాంత్రిక యుగంలో ఆ వృత్తికి దినదినం అడుగడుగునా వాటిల్లుతున్నఇక్కట్లు ఇబ్బందులుఅసంఖ్యాకాలు వాటినన్నిటిని అధిగమించి పురాతనమైన ఈ వృత్తికి ఒక పరిపుష్టమైన రక్షణ కల్పించడంకోసం పాటుపడిన ఈ నలుగురు పెద్దలను పరిచయం చేయడమే వ్యాసముఖ్యోద్దేశం

శ్రీ కాశిన బసవరాజు

శ్రీకాకుళం జిల్లాలోని పరిసన్నపేటలో ఒక సాధారణ చేనేత పారిశ్రామిక కుటుంబములో వీరు జన్మించారు చదువు ప్రాథమిక పాఠశాలలోనే ఆగిపోవలసి వచ్చింది కారణము ఆర్థిక పరిస్థితి లేకపోవడమే అట్టయిన తొలుదొల్లనుండి చేనేత వృత్తివారి కుపకరించడము వారి లక్ష్యం కావునే రాష్ట్ర చేనేత కార్మికులు ఒక సంస్థగా రూపుదాల్చని రోజులలోనే 1937 లో అప్పటి పరిశ్రమల మంత్రి శ్రీ వి వి గిరిగారిని ఆహ్వానించి, ఆ జిల్లాలో ఒక చేనేత సభ జరిపించారు నూలు పడుకటలో మంచి నిపుణులు అలిండియా స్పిన్నర్సు అసోసియేషన్‌లో పని చేశారు ఆ జిల్లా చేనేత కార్మిక సంఘ కార్యదర్శిగా ఉన్నారు 1941 లో రాష్ట్ర చేనేత సహకార సంఘములో ప్రవేశించి, ఇప్పటివరకు డైరెక్టరు పదవిని నిర్వహిస్తున్నారు 960 నుండి 62 వరకు ఆంధ్ర చేనేత సహకార సంఘానికి అధ్యక్షులుగా, అఖిల భారత చేనేత బోర్డు సభ్యులుగను ఉన్నారు 1948 నుండి1959 వరకు రాష్ట్ర చేనేత కార్మిక అధ్యక్ష పదవి నిర్వహించారు 1948 నుండి 1951 వరకు జరిగిన ఆ యా జిల్లాలలోని ఆకలి యాత్రలు, సత్యాగ్రహములలో పాల్గొంచి మద్రాస్ సత్యాగ్రహములో ప్రముఖపాత్రను వహించారు

1960—61 లో గుంతకల్లులోని ఆంధ్ర సహకార నూలు మిల అధ్యక్షులుగా ఉన్నారు మద్రాస్ ఆంధ్ర, ఆంధ్రప్రదేశ్ చేనేత సహకార సంఘములలో సభ్యులుగా ఉన్నారు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ కమిటీ సభ్యులు శ్రీకాకుళం జిల్లాలో సహకార రంగంలో నూలు మిల్లు స్థాపనకు కృషి చేస్తున్నారు

శ్రీ గుర్రం మల్లయ్య

గుంటూరుజిల్లా మాచర్ల జన్మస్థానం మొదటినుండి జాతీయ ఉద్యమాల్లో పాల్గొన్న ప్రజా సేవకుడు చేనేత నేతగానేగాక సుప్రసిద్ధ చిత్ర లేఖకులుగా ఖ్యాతి గాంచినారు బందరు జాతీయ కళాశాలలో వీరి విద్యార్థి జీవితం గడిచింది రవీంద్ర కవీంద్రుని శాంతి నికేతనంలో తమ 'చిత్రలేఖన కళ మెరుగులు దిద్దుకొన్నారు సుప్రసిద్ధ జాతీయ వాది విద్వాంసులు అయిన శ్రీ కోలవెన్ను రామకోటీశ్వరరావుగారి సహయోగంతో మాచర్లలో చిత్రకళాశాలను నిర్వహించారు మనం నేడు నిర్మించుకొనుచున్న నాగార్జున సాగర్ ప్రారంభానికి కృషి నర్పిన భోస్లా కమిటీకి తోడ్పడిన ప్రముఖ వ్యక్తి నాగార్జున శిల్పాల ప్రతిలేఖనములను ప్రభుత్వపు పనుపై తో దిట్ట పరచి, ప్రధాని ప్రశంసలకు పాత్రుడైన శిల్పాచార్యుడు ఇక చేనేత నేతగా జిల్లాలో అనేక ప్రధాన పాత్రలను నిర్వహించి జిల్లా చేనేత కార్మికులకు 1948 నుండి 54 వరకు అధ్యక్షులుగా కూడా ఉన్నారు రేపల్లె, గుంటూరు చేనేత సత్యాగ్రహాలకు నాయకత్వం వహించారు

శ్రీ భట్ట సుమారస్వామి ఆకురాతి లక్ష్మయ్య

జననం కృష్ణా జిల్లా పెడన గ్రామములోని ఉత్తమ సంస్కారం గలిగిన కుటుంబంలో తొలుదొల్లనుండి సాంఘిక సేవయందు ఆసక్తిగల కుటుంబం ఇది విద్యా వ్యాప్తియుడ కుమారస్వామిగారికిగల ఆసక్తి వారి తండ్రి పేరుతో ఆ గ్రామములో హైస్కూలు స్థాపించుటకు ఉత్తేజపరిచింది దీర్ఘకాలం కృష్ణా జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నారు ఖద్దరు, ఆంధ్ర చేనేత సహకార సంఘాలలో డైరెక్టరుగా పదవిని నిర్వహించారు ప్రస్తుతం చీరాల సహకార నూలు మిల్లు డైరెక్టర్లలో ఒకరు 1949—50 కృష్ణాజిల్లా చేనేత పరిశ్రామికుల ఆకలి యాత్రలు నడిపించారు దేశంలో ఎచ్చటా లేనటువంటి నిరుద్యోగ భత్యమును పెడన చేనేత పరిశ్రామికులకు ఇప్పించారు అధికారుల ఆవసరం లేకుండా కరువు రోజులలో చేనేత వారికి నూలు పంపి చేయించారు

గుంటూరు జిల్లాలోని భట్టిప్రోలు గ్రామంలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించారు వాస్తవానికి గుంటూరుజిల్లా సంబంధించినంత వరకు ఏ చేనేత ఉద్యమంగాని, ఏ ఆకలియాత్రగాని ఏ సత్యాగ్రహంగాని వేరు వేరు లేకుండా నిర్వహింపబడలేదు ఎట్టి సభలు ఏర్పాటు చేయాలన్నా లక్ష్మయ్యగారిదే ముందుపేరు చేయాలన్నా లక్ష్మయ్యగారిదే ముందుపేరు ఇక ఏంట విషయంలో నలభీమ పాకములు వీరి చేతిలో కరిగి మురిగిపోయినాయి గోవాడ కోటీశ్వరస్వామి దేవాలయంవద్ద మహా శివరాత్రినాడు ప్రతి సంవత్సరం అన్నసత్రం నిర్వహించడం వీరి ధర్మచింతనకు నిదర్శనం రాష్ట్ర చేనేత కాంగ్రెస్ ఆజ్ఞలకు శిరసావహించి సంవత్సరంపాటు వీర సేవ నికుడు ఎన్నుడూ కార్యదీక్ష సేవాభావం వీరిలో తొణికిసలాడుతూ ఉంటాయి జిల్లా చేనేత కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా రేపల్లె తాలూకా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎనిలేని సేవ జేస్తూయున్నారు

—ప్రగడ కోటయ్య]

కాశ్మీర్ పై తిరిగి మండలి సమావేశం

సమితికార్యాలయం, మార్చి 5

కాశ్మీర్‌పై భారత్ పాకిస్తాన్లమధ్య చిరకాలంగా వుంటున్న తగాదాపై చర్చను 'తిరిగి ప్రారంభించటానికి' భద్రతా మండలి 'సాధ్యమైనంత త్వరలో,' సమావేశం కావాలని పాకిస్తాన్ కోరింది

సమితిలో పాకిస్తాన్ స్థిర ప్రతినిధి యస్ అహ్మద్ ఆర్లీ ఈ విధంగా కోరుతూ మండలికి తనచేత అధ్యక్ష డైన కొమింగ్‌టా గ్ చైనా ప్రతినిధి లియూచీకి నిన్న ఒక జాబు వ్రాశారు

ఆ జాబులో ఇట్లావున్నది ఫిబ్రవరి 17 న జరిగిన మండలి 1093 వ సమావేశంలో పాకిస్తాన్ విదేశాంగమంత్రి, తమ ప్రభుత్వంతో సంప్రతించటానికి వీలుగా కాశ్మీర్ పై చర్చను కొద్దిరోజులపాటు వాయిదా వేయవలసిందిగా మండలిని అర్థించినప్పుడు సంగతి జ్ఞాపకం చేస్తున్నాము కొద్దికాలంపాటు వాయిదాను మంజూరు చేసినందుకు మా ప్రభుత్వం మండలికి కృతజ్ఞతతో వున్నది

మా ప్రభుత్వ ఉత్తరవులను అనుసరించి, ఆ చర్చను తిరిగి ప్రారంభించటానికి సాధ్యమైనంత త్వరలో మండలి సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా మిమ్మలను నేను కోరుతున్నాను

ఇక ఇప్పుడు మండలి సమావేశం జరిగేదీ లేనిదీ కీలకం బ్రిటన్ అమెరికాల చేతుల్లో వున్నదని పి టి ఐ వార్తాసంస్థ విలేకరి సి రాఘవన్ వ్రాస్తున్నారు

'చర్చను తిరిగి ప్రారంభించే' నిమిత్తం మండలిని తిరిగి సమావేశపరిచే సావకాశం గురించి పాకిస్తాన్ కొద్దిరోజులు గా మండలి సభ్యులతో మంతనాలు జరుపుతున్నది

ఈ అంశం టెక్నికల్‌గా అజెండాలో వుండి, ఏ సభ్యుని కోరికపైనైనా సమావేశంజరగటం నిబంధనల రీత్యా సాధ్యం అయినప్పటికీ, సభ్యులు కానివారు అట్టి సమావేశాన్ని కోరటమ్నయితే నిబంధనల ప్రకారం అధ్యక్షుడు సభ్యులను సంప్రదించి, వారిలో ఎక్కువమంది అనుకూలిస్తేనే సమావేశం ఏర్పాటు చేయవలసివుంది

అందుచేత ఇప్పుడు బ్రిటన్ అమెరికాలు పాకిస్తాన్ కోరికను బలపరిచి, మిగతా రాజ్యాలనుఒప్పించి మెజారిటీ అనుకూల్యాన్ని సాధించగలిగితే తప్ప మండలి సమావేశం సాధ్యంకాదు

ఫిబ్రవరి 17 న మండలి పాక్ విదేశాంగ మంత్రి కోరికపై వాయిదా మంజూరు చేసిందనేది శబ్దాబద్ధం నిజానికి మరొక తేదీకి చర్చను వాయిదా వేయవలసిందన్న శ్రీ భుట్టో కోరికను మండలి అచ్చిత్తంగా తిరస్కరించింది ఈ అంశం చిరకాలంగా వుంటున్నట్లే అజెండాలో వుంటుందనీ, ఏ సభ్యుని కోరికపైనైనా దీనిని చర్చించేందుకు సమావేశం జరుగవచ్చునని అధ్యక్షుడు అన్నమీదట ఆ సమావేశం మామూలుగా వాయిదాపడింది

పోస్టల్ బంగీలో నల్లమందు

ఒంగోలు, మార్చి 4 ఇండోర్‌నుండి ఒంగోలు తాలూకా చీపల్లి పాడుకు పోస్టల్ బంగీలో రవాణాచేయబడుతున్న 3 775 కిలో గ్రాముల నల్లమందును సెంట్రల్ ఎక్సయిజ ఇన్‌స్పెక్టర్లు శ్రీ షేక్ అబ్బాస్, శ్రీ శేషావలి రావుగార్లు మొన్న పెట్లూరు పోస్టాఫీసువద్ద స్వాధీనము చేసుకున్నారు ఈ నల్లమందు విలువ రు 6000 పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు (స్వ వి)

సత్యాగ్రహులపైలాఠీచార్జి

రక్షణచట్టం వినియోగం

శాసనసభలో విరామ తీర్మానాలకు అనుమతి నిరాకరణ

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4 అదనపుశిస్తు సత్యాగ్రహులపై లాఠీ చార్జీలకు సంబంధించి,సత్యాగ్రహాన్ని అణచివేయటానికి రక్షణ నిబంధనల 'దుర్వినియోగం'గురించి ప్రతికూల పక్షస్తులు తెచ్చిన వాయిదా తీర్మానాలకు నేడు శాసనసభ సభాపతి అనుమతి నిరాకరించారు

ఈ రెండు తీర్మానాలలోని అంశాలూకూడా అవసరంగా చర్చించవలసిన వేమీకావని, అందుచేత నిబంధనల ప్రకారం వీటికి అనుమతి ఇవ్వజాలమనీ అయన అన్నారు ఈ సందర్భంలో సభాపతి వాయిదా తీర్మానాల ప్రతిపాదనకు సంబంధించిన నిబంధనలను ఉదహరించారు

సత్యాగ్రహం, పోలీసుల జులుం గురించి ఆరోపణలు, వాటికి ప్రభుత్వం తరఫున జవాబులు బడ్జెట్ చర్చలో వచ్చినట్టేనన్నారు

రక్షణ సంబంధిత వినియోగం సక్రమంగా జరిగిందీ లేనిదీ తేల్చవలసింది న్యాయస్థానాలనీ, ఎలాగ సందర్భంలో ఫలానా శాసనాలనే వినియోగించాలనే నియంత్రణ లేదనీ, సమయసందర్భాలనుబట్టి స్థానికాధికారులు చర్యలు తీసుకొంటూ వుంటారనీ, కనుక అది ఇక్కడ చర్చనీయంకాదనీ సభాపతి అన్నారు

మొదటి తీర్మానానికి శ్రీయుతులు పుచ్చలపల్లి సుందరయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య ప్రభృతులు కెండవదానికి శ్రీయుతులు సుందరయ్య, కె ఎల్ నరసింహారావు శ్రీమతి కమలాదేవి ప్రతిపాదలుకుగా పేర్లు ఇచ్చారు

నిరాయుధీకరణ, సైప్రస్ సమస్యలు

థాంట్ అభిప్రాయం

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, మార్చి 4 నిరాయుధీకరణ విషయంలో నువ్వటమైన అభివృద్ధి ఈ సంవత్సరంలో కాకపోయినా యేడాదిలోనే కానవస్తుందని ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి శ్రీ థాంట్ వేడుకుడ పేర్కొన్నారు

సమితి విలేకరులసంఘం తన గౌరవార్థం జరిపిన విందులో శ్రీ థాంట్ ప్రసంగిస్తూ వాస్తవత్రికల రోరణి, దృష్ట్యాసేమి జెనీవాలోని తన ప్రతినిధి డాక్టర్ ప్రోటిచ్ పంపిన సమాచారం దృష్ట్యాసేమి జెనీవాలో ఇప్పుడు నిరాయుధీకరణపై జరుగుతున్నసంప్రతింపుల పట్ల తనకు పెద్దఆశలు లేవన్నారు

పెక్కు ముఖ్య పాశ్చాత్యదేశాలలో పాధారణ ఎన్నికలు జరుగవలసివుండడం దృష్టిలో పెట్టుకొని కాబోలు "ఈ సంవత్సరంలో నిరాయుధీకరణ పరిస్థితి చూడగా, ఇంకా అందరికీ తెలిసిన కారణాలదృష్ట్యా నిరాయుధీకరణపై సంప్రతింపులలో 1965 లోపే ముందుకు పోవడం సాధ్యమని నా అభిప్రాయం" అని అన్నారు

సైప్రస్ సమస్య

సైప్రస్ సమస్యగురించి ప్రస్తావించి ఆ దీవికి శాంతిసేనను పంపేందుకు, మధ్యవర్తిని పంపేందుకు భద్రతామండలి నిర్ణయించగల పక్షంలో ఐక్యరాజ్యసమితి మూడువెంట్లనే సమస్యను కొంతవరకు పరిష్కరించ కలుగుతుందని అన్నారు

34 వంతెనల నిర్మాణం

రాష్ట్ర పథకాలకు ప్రణాళికా సంఘ సమ్మతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 4 మన రాష్ట్రంలో తృతీయ ప్రణాళికాకాలంలో జాతీయ రహదారులపై రు98 6వలక్షల ఖర్చుతో 34 వంతెనలను నిర్మించే పథకాలను ప్రణాళికా సంఘం ఆమోదించినట్లు నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాలను సమయంలో పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి, శ్రీ కె రాజమల్లు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

శ్రీ బి వి సుబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు

ప్రణాళికా సంఘం ఆమోదించిన వాటిలో ఎ క్రింది పథకాలు చేపట్టుటకు మంత్రిశాసనసభకు సమర్పించిన నివేదికలో పెండ్లి అయింది విజయవాడ కుళ్లింపువద్ద సబ్‌వే నిర్మాణం దీనికి ప్రణాళికలో రు 8 లక్షలు కేటాయించారు దక్షిణ రైల్వేమంచి వచ్చిన అంచనాలను కేంద్రానికి పంపారు ఢిల్లీనుంచి అనుమతి లభ్యం కావలసి ఉంది, హైదరాబాదు — కర్నూలు రోడ్డుపై 16 వంతెనలు రు 41 45 లక్షలతో నిర్మాణం వీటిలో చాలావాటికి పెండ్లు కోరారు, విశాఖపట్నం బి —పాస్‌వద్ద మహాద్రి గడ్డపై రు 14 25 లక్షలతో వంతెన నిర్మాణం ఈ పథకం ఖరారు చెయ్యడానికి రక్షణశాఖ అనుమతి పొందవలసి ఉంది

శ్రీ బి ధర్మభిక్షం అడిగిన మరో ప్రశ్నకు శ్రీ సుబ్బారెడ్డి సమాధానమిస్తూ, విజయవాడ—హైదరాబాదు మధ్య జాతీయ రహదారిని (గ్రాండ్—ట్రంక్ రోడ్డుగా మార్చే ఆలోచన ప్రభుత్వానికి ఏదీలేదని తెల్పారు

కర్నూలు జిల్లాలోని నంద్యాల, నంద్యాల కొట్టూరు రోడ్డు రాష్ట్ర రహదారుల క్రిందికి తీసుకునే ఉద్దేశ్యం కూడా లేకపోయిన శ్రీ అయ్యపురెడ్డి శ్రీనుకు జవాబుగా చెప్పారు

విజయవాడలో అక్కినేని కార్యక్రమం

విజయవాడ, మార్చి 5

ప్రఖ్యాత నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాదునుంచి 8 వ తేదీ ఉదయం విజయవాడకు వస్తారు అమెరికా ప్రయాణం సందర్భంలో వారి గౌరవార్థం ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలివారు మంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి అధ్యక్షతన ఆలంకార్ థియేటరులో ఉదయం 9 గంటలకు సభ ఏర్పాటు చేస్తున్నారు సామాన్యరంగం 10.30 నిలకు ఊరేగింపు జరుగుతుంది శ్రీనివాస మహాల్‌లో విజయవాడ వాణిజ్య మండలివారు 11 గంటలకు సభ ఏర్పాటు చేస్తారు మధ్యాహ్నం 1 గంటకు ఫిలిం వాణిజ్యమండలి భవనంలో విందు జరుగుతుంది 4 గంటలకు విజయా సిక్చర్సువారు అల్పాహార విందు చేస్తారు గం 4-30 లకు మున్సిపల్ కార్యాలయావరణలో పౌర సన్మానం జరుగుతుంది 5 గంటలకు టాకీస్ వస్త్రవ్యాపారుల సంఘం కారాలయంలో భారత — అమెరికా సాంస్కృతిక సంఘం స్వాగత మిస్తుంది 6 గంటలకు విజయవాడ వైద్యసంఘ కార్యాలయంవద్ద రోటరీ క్లబ్ సమావేశంలో పాల్గొంటారు గం 6—30 నిలకు పూలదండ గింపు జరుగుతుంది (శ్రీ) పానుమంతరాయ (గంధాలయావరలో 7 గంటలకు శ్రీ చెన్నారెడ్డి అధ్యక్షతన (గంధాలయ నిర్వాహకులు స్వాగతసభ ఏర్పాటు చేస్తారు 150 నాటక సాంస్కృతిక, సంస్థలు పాల్గొంటాయి రాత్రి 9 గంటలకు రెడ్ మిల్లర్లు సంఘ భవనంలో విందుజరుగుతుంది

కార్పొరేషన్ నూతన సభ్యుల సమావేశం

మద్రాస్, మార్చి 4 నూతనముగా కార్పొరేషన్ కవుంసిల్‌కు ఎన్నికైన సభ్యుల సమావేశము నూరి 16 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ ప్రకటించారు

ప్రమాణస్వీకారము అయిన తరువాత ఆ రోజునే మేయరు డిప్యూటీ మేయర్ల ఎన్నిక జరుపుతుంది

మంచిలి రైల్వే స్టేషన్‌లో విద్యుద్దీపాలు

భీమవరం, మార్చి 4 విడదలోలు — అరసాపూర్ — కర్నూల్ మంచిలి రైల్వే స్టేషన్‌లో కొత్తగా విద్యుద్దీపాలు శ్రీ మద్దాల రాజారావు నాయుడు ఫిబ్రవరి 25 న ప్రారంభోత్సవం చేశారు

భారత్‌లోనే నివాసం: అస్సాం చేరిన శరణార్థుల ఆకాంక్ష

గౌహతి, మార్చి 4: గారో హిల్స్‌లో తూర్పు పాకిస్తాన్ శరణార్థుల శిబిరాలను తను పరిశీలించి విచారణలు చెయ్యగా వారిలో ఒక్కరైనా పాకిస్తాన్‌కు తిరిగి వెళ్లాలని అభిలషించడం లేదని వ్యక్తమైనట్లు కేంద్ర పునరావాస సహాయమంత్రి శ్రీ మెహర్‌చంద్‌ఖన్నా నిన్న కూడా వెల్లడించారు

నరిహద్దుదాటి భారత్‌లో ప్రవేశిస్తుండగా తూర్పు పాకిస్తాన్ పైనికులు జరిపిన అత్యాచారాలపై శరణార్థులు పోదయం ప్రదర్శించే సంఘటనలు చెప్పుటట్లు శ్రీ ఖన్నా వెల్లడించారు పునరావాసానికి ప్రభుత్వం సర్వసహాయం చెయ్యదలచినదని తాను హామీ యిచ్చినట్లు కూడా మంత్రి వెల్

కాకతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు తొలి ప్రాధాన్యం

శ్రీ హయగ్రీవాచారివాదన: నాగార్జున విశ్వవిద్యాలయాన్ని వాయిదా వేయాలట

(స్వకీయ విలేఖరి)

వరంగల్, మార్చి 4 మూడవప్రణాళికలో ఈ రాష్ట్రంలో నెలకొల్ప నుద్దేశించిన విశ్వవిద్యాలయాన్ని కాకతీయ విశ్వవిద్యాలయంగా పేరుకబడియున్న తెలంగాణాలో నెలకొల్పవలెనని తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శ్రీ టి హయగ్రీవాచారిగారు నిన్న అన్నారు

ప్రభుత్వ ఆర్ట్సు అండ్ సైన్స్ కళాశాల వార్షికోత్సవాలో మాట్లాడుతూ శ్రీ హయగ్రీవాచారి ఇంకా ఇలా అన్నారు —

"వరంగల్లులో కాకతీయ విశ్వవిద్యాలయం నెలకొనాలన్న ప్రజాకాంక్షతాన్ని పునరుద్ఘాటిస్తున్నాను విద్యా పరంగా తెలంగాణా బాగా వెనకబడియున్న ప్రాథమిక పాఠశాలలు మొదలు కళాశాలలవరకు చాలిన్న లేక విద్యార్జనావకాశాలు లభించటం లేదు బాలికల విద్యా విషయము చెప్పనే అవసరము లేదు బాలికల విద్యకుగల అవకాశము ఈ ప్రాంతంలో లేదనే చెప్పవలసి ఉంటుంది ఈ రంగంలో ఇటువంటి దుర్దశను తొలగించటానికి కృషి జరుగుతున్నది

ప్రభుత్వం చేస్తున్న కృషికి దీటుగా ప్రజలు కూడా ఉత్సాహం చూపాలి ఎటువంటి కార్యక్రమం సాధించటానికైనా అవసరం సాధించే శక్తి లేనప్పుడు గ్రహించే శక్తి అయినా ఉండాలి ఈ ఆసక్తి ప్రజలమండి వెల్లడి కావటంవల్ల ప్రాధాన్యం పెరుగుతుంది ప్రజలు ఆసక్తి చూపినవాడు కాకతీయ విశ్వవిద్యాలయం నెలకొంటుందనటంలో నాకు సందేహం లేదు కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్లులో నెలకొల్పవలెనన్న ప్రజల అభిమతాన్ని ప్రాంతీయ నాయకులు, రాష్ట్ర మంత్రులు మాటిమాటికి విన్నవించారు ఉస్మానియా వైస్ ఛాన్సలర్ శ్రీ డి యస్ రెడ్డి ఆ యూనివర్సిటీ పట్టప్రదానోత్సవ వేదికలో ఈ అంశాన్ని ఉటంకించి స్థాపనకు అనుకూల్యత కనపరచియున్నారు"

"కాకతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు ప్రతిపాదిత కార్యక్రమాల నిర్వహణకుగాను తెలంగాణా ప్రాంతీయ సంఘం నిధులనుండి రెండు కోట్లు కేటాయించాలన్న విద్యార్థుల కోరిక సమంజసమైనదే అయితే ఈ అంశము విశ్వవిద్యాలయ స్థాపన అంశము ఒకసారి స్థిరపడినదంటే, డబ్బు కేటాయింపు అంశమును ప్రాంతీయ సంఘం సముచిత భావంతో పరిశీలించగలదు

అవసరమనుకుంటే నాగార్జున యూనివర్సిటీ వాలుగో ప్రణాళికలో స్థాపించవచ్చు విజాగాపట్నంలో ఇంజనీరింగ్ కళాశాల తెరవడాన్ని గూర్చి ప్రభుత్వం తన సమ్మతిని ప్రాంతీయ సంఘానికి తెలిపింది అయితే 17 లక్షలు ప్రాంతీయ సంఘం ప్రాతిపదిక వ్యయం కోసం ఇస్తే ఈ కళాశాల పావన మూడో ప్రణాళికలో జరగగలదంటున్నారు నిజామాబాద్ జిల్లా ప్రజలు 100 ఎకరాల స్థలాన్ని, 2 లేక 3 లక్షల రూపాయలను విరాళంగా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారు మిగిలినది ప్రాంతీయ సంఘం సర్దుబాటు చేయగలదు కరీంనగర్ జిల్లా ప్రజలు తమకు వ్యవసాయ కళాశాల కావాలన్నారు అందుకోసం 2 లక్షలు విరాళాలు కూడా ఇస్తామన్నారు వారి కోరిక ప్రకారం అక్కడ ఆ కళాశాలను నెలకొల్పే విషయాన్ని ప్రభుత్వం ఇంకా పరిశీలిస్తూనే ఉన్నది అనికూడా శ్రీ హయగ్రీవాచారిగారు అన్నారు

రెండు వేళల కళాశాలల ప్రిన్సిపాల్సు తమ వివేదికలను సమర్పించారు వార్షికోత్సవం సందర్భంలో జరిగిన క్రీడలలో విజేతలకు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ సి ధర్మారెడ్డిగారు బహుమతులను పంచిపెట్టారు

సంగెం సమితి ఉపాధ్యాయ సంఘ సమావేశం

వరంగల్ మార్చి 4 వరంగల్ జిల్లా సంగెం సమితి ఉపాధ్యాయ సర్వ సభ్య సమావేశం సంఘాధ్యక్షులు శ్రీ డి జగన్మోహన్ రావుగారి అధ్యక్షతన జరిగింది కార్యదర్శి శ్రీ కె వి రామరాజు వార్షిక వివేదిక చదివి వినిపించారు సమావేశానంతరం వరంగల్ జిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీరామ సుబ్బారావుగారి పర్యవేక్షణలో నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి అధ్యక్షులు శ్రీ కె వి రామరాజు, ఉపాధ్యక్షులు శ్రీ మీర్జా అమీర్‌బేగు, కార్యదర్శి శ్రీ కె భద్రయ్య, సహాయ కార్యదర్శి శ్రీ కె మురళీధరరావు, కోశాధికారి శ్రీ బి బుచ్చయ్య వీరుగాక మరి పదిమంది కార్య నిర్వాహక సభ్యులుగా ఎన్నికైనారు

ఎన్నికల అనంతరం జిల్లా ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ జి ముత్తారెడ్డిగారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయబడింది ఉపాధ్యాయుల కరువు భత్యం పెంపుదల పట్ల ప్రభుత్వ వైఖరి, వికేంద్రీకరణలో ఉపాధ్యాయిని పాత్ర ముప్పగు సమస్యలగూర్చి శ్రీ యుతులు జి ముత్తారెడ్డి, యం సత్యనారాయణ, డి జగన్మోహన్‌రావు, కె వి రామరాజు, కె హనుమంతరావు ప్రభృతులు ప్రసంగించారు కార్యదర్శి ధన్యవాదములతో సమావేశం దిగ్విజయంగా ముగిసింది

సైనికశిక్షణ కేంద్రాలు దేశం నలుమూలలా పనిచేస్తున్నవి ఒక కేంద్రంలో శిక్షణపొందుతున్న యువకులు కాళ్ళతోకట్టిన వంతెనమీద నడవడంలో శిక్షణ పొందడాన్ని ఈ ఫొటోలో చూడవచ్చు

సైప్రస్‌కు సమితి సేన: సామరస్య సాధనకు మధ్యవర్తి

5 రాజ్యాల తీర్మానానికి భద్రతామండలి ఆమోదం: అమెరికా హర్షం

ఐక్యరాజ్యసమితి, మార్చి 4 సైప్రస్‌కు సమితి శాంతి సేనను పంపాలని, టర్కీ, గ్రీస్-సైప్రైట్లమధ్య తగాదాను పరిష్కరించేందుకు ఒక మధ్యవర్తిని నియమించాలని నేడు భద్రతా మండలి నిశ్చయించింది.

తీర్మానం ఆంతను మండలి ఏకగ్రీవంగా ఆమోదించింది కాని సమితి శాంతిసేనకు సంబంధించిన ముఖ్యమైన పేరాను ఓటుకు పెట్టినప్పుడు అందుకు అనుకూలంగా ఆ రాజ్యాలు ఓటుచేశాయి వ్యతిరేకంగా ఎవ్వరూ ఓటు చేయలేదు రష్యా, చెకోస్లావేకియా, ఫ్రాన్సులు తటస్థంగా వున్నాయి

ఈ పేరామీద ప్రత్యేకం ఓటు జరగాలని రష్యా ప్రతినిధి శ్రీ నికోలాయ్ ఫెడొరెంకో కోరారు ఇటువంటి ప్రతిపాదనకు సూత్రతః రష్యా వ్యతిరేకిస్తున్నదని ఆయన అన్నారు అయితే తీర్మానం మొత్తాన్ని తాము ఆమోదిస్తామని, ఆ పేరామీద మాత్రం తటస్థంగా వుంటాయని ఆయన చెప్పారు

సైప్రస్ ప్రభుత్వం శాంతిర్మానం పరిపూర్ణజవాబుగా వుంటుందని అనుకుంటున్నది గనుక, తీర్మానానికి అనుకూలంగా ఓటు చేయదలచుకున్నట్లు ఆయన ప్రకటించారు

భద్రతామండలి స్పష్టమైన చర్య తీసుకోకుండా, ఈ సైన్యం అక్కడ మూడు నెలలకుమించి వుండరాదని గూడా శ్రీ ఫెడరెంకో నిశదంచేశారు

సమితి కార్యదర్శి శ్రీ థాంట్ గూడా ఈ తీర్మానాన్నిగూర్చి వ్యాఖ్యానిస్తూ దాని అర్థం ఇదేనని ఆ అనంతరం ధృవపరిచారు

అంతే ఈ మూడు నెలలలోను మధ్యవర్తిత్వం కొనసాగి, ఈ సమస్య పరిష్కారం అయ్యే లక్షణం కన్పించవలసి వుంటుంది.

ఈ సైన్యం విధులను, దాని నిర్వాహణను గూర్చిన అన్ని వ్యవహారాలను ఈ తీర్మానం సమితి కార్యదర్శిమీద వుంచుతున్నది ఇది ప్రాన్సుకు సమ్మతంగా లేదు అందువల్లనే శాంతిసేనకు సంబంధించిన ముఖ్యమైన పేరా ఓటుకు పెట్టబడినప్పుడు, దానికి అనుకూలంగా ఓటు చేయకుండా తాము తటస్థంగా వుండిపోయినామని ఫ్రెంచి ప్రతినిధి శ్రీ లోగర్ స్కిడూ అన్నారు

ఇట్లా అని తమకు శ్రీ థాంట్ అంటే అగౌరవం ఏమీలేదని, ఆయన సామర్థ్యాన్ని తాము శంకించడంలేదని ఆయన చెప్పారు

పోతే ఈ సైన్యం సైప్రస్‌లో ఇంతకాలం మాత్రమే వుండాలని నిర్ణయించడంవల్ల, దీని వాడకం విషయంలో బ్రిటన్, టర్కీలకువున్న ఉద్దేశాలకు కొంత ప్రతిరోధం ఏర్పడుతుందని దీనికితోడు శ్రీ ఫెడరెంకో ప్రకటనగూడా వీరికి హెచ్చరికగా పనిచేస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు

ఈ సైన్యం గనుక తనబాధ్యతలను సరిగ్గా నిర్వహించక, దారితప్పి నడుస్తున్నట్లు తోచిన పక్షంలో వెంటనే తాను ఈ సమస్యను భద్రతా మండలిముందు వుంచగలనని రష్యా ప్రతినిధి స్పష్టం చేశారు

ఇట్లా చేయడంవల్ల, ఈ సైన్యాన్ని భద్రతామండలి ఆదుపులో వుంచినట్లు అవుతుందని పరిశీలకులు భావిస్తున్నారు

ఇప్పుడు సైప్రస్‌కు పంపాలని నిర్ణయించబడిన సమితి శాంతిసేనబలం ఎంతగా వుండాలో శ్రీ థాంట్, సైప్రస్ ప్రభుత్వంతో, గ్రీస్ బ్రిటన్, టర్కీలతో సంప్రదించి నిర్ణయించవలసి వుంటుంది ఈ సేనకు అధిపతిని శ్రీ థాంట్ స్వయంగా నియమిస్తారు ఆ సేనాని శ్రీ థాంట్‌కు బాధ్యతపడి పనిచేస్తారు

గ్రీసు టర్కీ, బ్రిటన్, సైప్రస్ ప్రభుత్వాలతో సంప్రదించిన మీదటనే మధ్యవర్తిని గూడా శ్రీథాంట్ నియమించవలసి వుంటుంది

నిర్ణయంపట్ల అమెరికా అధ్యక్షుని సంతోషం

భద్రతామండలి చేసిన ఈ నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ మెచ్చుకున్నారు శాంతి సాధన విషయంలో ఇది ఒక పెద్ద సంగతి అన్నారు

సైప్రస్‌లో శాంతి రక్షణకోసం తూర్పేవెంటనే నిర్వాటు చేయబడుతుందని తాము ఆశిస్తున్నామన్నారు

ఈ సమస్య పరిష్కారం విషయంలో ఇది మొదటిమెట్టు మాత్రమేనని, శాశ్వతపరిష్కారాన్ని సాధించవలంటే, అందరు కలిసి ఇంకా కృషి చేయవలసి వుంటుందని ఆయన విశదం చేశారు

సమితి మధ్యవర్తిని అమెరికా అన్ని విధాలా బలపరుస్తుందనీ, ఆతని అన్నివిధాలయిన సహాయము చేస్తుంటని చెప్పారు

"సైప్రస్‌లో రాజకీయ పరిష్కారం కుదరాలంటే, ముందు అక్కడ శాంతి భద్రతలు నెలకొనవలసి వుంటుంది' అన్నారు

థాంట్ హామీ

సైప్రస్ శాంతిసేనకు సంబంధించిన సర్వ వివరాలను తాను ఎప్పటికప్పుడు భద్రతామండలికి వివేదిస్తూ వుంటానని సమితి కార్యదర్శి శ్రీ థాంట్ స్పష్టమైన హామీ ఇచ్చారు మండలిలో తీర్మానంపై ఓటు జరక్కముందు,ఆయన అందులో మాట్లాడారు

(నిన్న పత్రికా విలేఖరుల విందులో మాట్లాడుతూ, తాను ఈ సైన్యాన్ని కామన్‌వెల్త్ రాజ్యాల, సేనలతో తటస్థరాజ్యాల సేనలతో ఏర్పాటుచేయగలనని మాటాడి వున్నారు)

"ఈసేన సైప్రస్‌లో మూడు నెలల మాత్రమే వుంటుంది అంతకుమించి ఉండవలసిన అవసరం ఏర్పడితే, అందుకు మండలి ఆమోదం అవసరం అవుతుంది" అని శ్రీ థాంట్ స్పష్టంచేశారు

ప్రయత్నాలు

సైప్రస్ వ్యవహారంపై మండలి తీర్మానం చేసినవెంటనే శ్రీ థాంట్ శాంతిసేన ఏర్పాటునుగురించి, మధ్యవర్తి నియామకాన్నిగురించి మంతనాలు ప్రారంభించారు నేడు ఆయన కెనడా, ఘానా,ఇరాన్, బర్మా ప్రతినిధుల మంతనాలు జరుపుతారు సోమవారం నాడు ఫిన్లండు, స్వీడన్ ప్రతినిధులను కలుసుకున్నారు

గ్రీకుప్రధాని వాఖ్య

సైప్రస్‌సమస్యపై మండలిచేసిన తీర్మానం మూలంగా బ్రిటన్, అమెరికా, గ్రీకులమధ్య తిరిగి సత్సంబంధాలు ఏర్పడ్డాయని గ్రీక్ ప్రధాని శ్రీ జార్జి పాపాండ్రు నేడు ఏథెన్స్‌లోఅన్నారు మధ్యవర్తి నియామకం ఏర్పాటుకు హర్షించారు

టర్కీ ప్రధాని సంతోషం

మండలి ఈ తీర్మానాన్ని టర్కీ ప్రధాని శ్రీ ఇస్మెత్ ఇనోనూగూడా మెచ్చుకున్నారు

అంకారాలో టర్కీ పార్లమెంటులో మాట్లాడుతూ "సైప్రస్‌లో శాంతిరక్షణకు అంతర్జాతీయ సేనను ఏర్పాటుచేయాలన్న నిర్ణయం టర్కీకి ఘనవిజయం" అని ఆయన చెప్పారు

నరసాపురంలో సత్యాగ్రహం

45 మంది అరెస్టు

(స్వకీయ విలేఖరి)

నరసాపురం, మార్చి 4 ఆదివారం వాస్తవ్యుడు శ్రీ తమ్మనేని మల్లావాపు నాయకత్వాన 45 మంది సత్యాగ్రహులు వేడిక్కడికివచ్చి తాలూకా ఆఫీసుముందు సత్యాగ్రహం చేశారు భారత రక్షణ నిబంధనలక్రింద 45 మందిని పోలీసులు అరెస్టుచేశారు డ్యూటీలో వున్న డిప్యూటీ పోలీసు మాజిస్ట్రేటు అండ్ ఇన్స్పెక్టరును, సబ్ - ఇన్స్పెక్టరును, హెడ్ కానిస్టేబుళ్లను తాలూకా ఆఫీసులోకి వెళ్లారు

కల్యాణదుర్గంలో 171మంది అరెస్టు

కల్యాణదుర్గం, మార్చి 4 శ్రీయుతులు ఆంజనేయులు, తిప్పయ్య, బొమ్మయ్య, హోసికేరప్ప ముద్దప్పగార్ల నాయకత్వాన 171 మంది సత్యాగ్రహముచేసి, అరెస్టయినారు పీరంతా పాలవెంకటాపురం, మణిదూరు, కొరనముద్రం, గోళ్ల, కోనాపురం గ్రామాలకు చెందినవారు

ఈ నెల 1వ తేదీన ధర్మవరం తాలూకా ఆఫీసుముందు, కుంటిమద్ది గ్రామానికిచెంది, ముగ్గురు స్త్రీలు, శ్రీ బెల్లంకొండ నారాయణశెట్టి, శ్రీ వెంకటప్ప గార్ల నాయకత్వాన సత్యాగ్రహము చేశారు సత్యాగ్రహుల నందరిని పోలీసులు అరెస్టుచేశారు

మేరీమాత మహత్యం: గీక్ రాజు విశ్వాసం

రాజుపాల్ అస్వస్థత

ఏథెన్స్, మార్చి 4 జబ్బుతోఉన్న రాజు పాల్ పరిస్థితి క్షీణిస్తున్నట్లుగా తెలియవచ్చిన దరిమిలా అద్భుతశక్తులు ఉన్నట్లు చెప్పబడుతున్న మేరీకన్య చిత్రాన్ని ఒకటి, నేడు హఠాత్తుగా ఆయన మందిరానికి చేర్చారు

ఈ చిత్రం ఇక్కడకు 80 మైళ్లు ఆగ్నేయంగాఉన్న టినాస్ ద్వీపంలోని ఒకచర్చిలో ఉన్నది

చిత్రాన్ని రాజుగారి మంచంద్గర ఉంచారు ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి రాజుగారు ఆ చిత్రాన్ని ముద్దుపెట్టుకున్నారు

గ్రీక్ రాజుపాల్‌వయస్సు 62 సంవత్సరాలు ఆయన కుడికాలులోనూ, ఎడమ ఊపిరితిత్తులో నూ రక్తం గడ్డకట్టుకొనిపోయి బాధపడుతున్నారు

8 లక్షల బాలబాలికలకు ఉచితమధ్యాహ్నభోజనం

—రాష్ట్ర ప్రభుత్వ అనుమతి

కర్నూలు, మార్చి 4 ప్రాథమిక పాఠశాలలకు వెళ్లే పాలబాలికలలో 8 లక్షలమందికి ఉచిత మధ్యాహ్నం భోజనము, పాలు, నోసంగుటకు రాష్ట్ర ప్రభుత్వము అనుమతి నిచ్చినదని, శ్రీ ఎ మోసెస్ తెలియజేశారు.

గత ఆదివారం ఇక్కడ, స్థానిక పురపాలక సంఘం యాజమాన్యంలోని పాఠశాలల హెడ్‌మాస్టర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవిద్యాశాఖ తాలూకు మధ్యాహ్న భోజన పథకం ప్రత్యేకాధికారి శ్రీ మోసెస్ ఇలా అన్నారు "మనరాష్ట్ర లో 37 లక్షల ప్రాథమిక పాఠశాలలున్నవి గత సంవత్సరం రెండు లక్షల మంది బాలబాలికలకే మధ్యాహ్న భోజనం, పాలు సరఫరా చేశాము ఈ సంవత్సరం 8 లక్షల మందికి సరఫరా చేసేందుకు మన ప్రభుత్వం సంవత్సరానికి దాదాపు 50 లక్షలు ధనవ్యయం చేస్తున్నది మద్రాసు రాష్ట్రంలో 14 లక్షలు, కేరళ రాష్ట్రంలో 17 లక్షల బాలబాలికలకు మధ్యాహ్న భోజనం పాలు సరఫరా చేస్తున్నారు ఇదివరలో పురపాలకసంఘాల ఆధ్వర్యంలో వుండే పాఠశాలలకు ఇవ్వలేదు మన రాష్ట్రంలో 48 పురపాలక సంఘాలున్నవి దాదాపు 1 లక్ష 52 వేల మంది బాలబాలికలకు సరఫరా చేయుటకు ఈ సంవత్సరం నిశ్చయించాము" తర్వాత జిల్లా పరిషత్తు డిప్యూటి కార్యదర్శి శ్రీ లతీఫ్, కమీషనరు శ్రీ డి విశ్వనాథరెడ్డి మాట్లాడినారు

అంతకు ముందు, సమావేశాధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య మాట్లాడుతూ అమెరికా ఇస్తున్న పాలపొడిని భోజన పదార్థాలను సద్వినియోగ పరచేందుకు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు

చమురు దిగుమతికి రష్యాతో సంప్రతింపులు

న్యూఢిల్లీ, మార్చి 4 పెట్రోలియం పదార్థాల దిగుమతికి రష్యా ఎగుమతి సంస్థతో కొత్త ఒప్పందాన్ని రచించుకోవటానికి భారత ఆయిల్ కంపెనీ సంప్రతింపులు జరపుతున్నదని నేడు లోక్‌సభలో పెట్రోలియమ్, రసాయనిక వస్తువుల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ఒకప్రశ్నకు సమాధానంగా వెల్లడి చేశారు

ఈ ఒప్పందం తాలుకు వివరాలింకా నికరం చేయబడలేదని శ్రీ కబీర్ తెల్పారు

జాబ్ 32866 స్థాపితము 1930 గ్రామ్స్: HAZARI

PHILIPS

చేనవికాలపుతీ ప్రతిన అగ్గించుకోండి దయచేసి మా షోరూమ్‌నకు విచ్చేయుడు

ఓరియంట్ ఫేన్, క్రాంప్టన్, కాలిరాలిన్ మరియు విజయ్ కీలింగ్ & ఓబిల్ ఫ్యాన్స్ మరియు ఇతర ఎలెక్ట్రికల్ సామానులకు, దీపములకు

ఫిలిప్స్ పాకెట్ రేడియోలకు ఆథరైజ్‌డ్ డీలర్స్.

జె. హజారిమల్ అండ్ కంపెనీ,
126, నైనప్ప నాయక్ వీధి, పి బి నెం 2830, మద్రాసు-3

సావిత్రి సౌందర్య రహస్యం

'లక్స్ నా చర్మసౌందర్యానికి దివ్యమైనది' అన్నది ఆమె



ఆది సౌందర్య కారి - అసామాన్యమైన లక్స్ పరిమళ
నా చర్మమును మృదువుగాను, సొగసుగాను ఉంచుతున్నది. ..
పరిమళమైన లక్స్ వుండగా మరియొకటి నా కెందుకు ? మీకు కూడాను !

లక్స్ టాయ్‌లెట్ సబ్బు
సినీమా తారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన సౌమ్యమగు సబ్బు
4 వానవెల్లి రంగులలోను, తెలుపులోను వున్నది.

HLL 161 140 Tm హిందుస్థాన్ లీవర్ తయారీ

నేడే చూడండి
క్రౌన్ - భద్రాన్
అనుపమ ఫిలిం్స 'ఈడూ - జోడూ'
జమున, జగ్గయ్య, గుమ్మడి, రమణారెడ్డి,సూర్యకాంతం, మణిమాల, చలం

21 వ వారం 15x2
రాజ్యం పిక్చర్స్ వారి
నర్తనశాల
నిర్మాత శ్రీ నరుమల్లి రాజ్యం మనయుగ దర్శకత్వం కాపుకృష్ణ

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street Madras 1 Acting Editor P SriRamulu Phone Madras 22244 & 21747 Hyderabad 42703.